




# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 265 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 31 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 265 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 31 THURSDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## ఏపీలో అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు చేయండి

### ఐటీ సర్వ్ సినర్జీ సమ్మిట్‌లో లోకేశ్



లాస్‌వెగాస్: ఏపీ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. ఇందులోభాగంగా ఆయన లాస్‌వెగాస్ నగరంలో నిర్వహించిన ఐటీ సర్వ్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్నారు. సమ్మిట్ ప్రాంగణంలో పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఎండీ రేచల్, పెప్సికో మాజీ సీఈవో ఇంద్రానూయి, రెవేచర్ సీఈవో అశ్విన్‌భరత్, సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షియాతో లోకేశ్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలతలను వారికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఎండీ రేచల్‌ను లోకేశ్ కోరారు. సులభతరమైన పౌరసేవలకు సహకారం అందించాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌పై దృష్టి పెట్టామని రేచల్ స్కాఫ్ చెప్పారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై అమెజాన్ దృష్టి సారించిందన్నారు. ఏఐ, ఎంఎల్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. రెవేచర్ సీఈవో అశ్విన్ భరత్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్ టాలెంట్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పడానికి భాగస్వామ్యం వహించాలని కోరారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఇతర డిమాండ్ ఉన్న ఐటీ నైపుణ్యాల్లో రాష్ట్రంలోని యువతకు శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక కోడింగ్ బూట్ క్యాంప్‌లను అందించడానికి ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, సాంకేతిక సంస్థలతో కలసి పనిచేయాలని చెప్పారు. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఏపీటీడీ లక్ష్యాల సాధనకు ఏడబ్ల్యూఎస్ ఉపకరిస్తుందని లోకేశ్ తెలిపారు. స్మార్ట్ గవర్నెన్స్‌లో ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ సేవలు రాష్ట్రంలో కీలకమన్నారు. ఏఐ, ఎంఎల్‌లో ఏడబ్ల్యూఎస్ శ్రద్ధ, నిబద్ధత తమ ఆశయాలకు ఊతమిస్తాయని లోకేశ్ చెప్పారు. ఏపీలో క్లౌడ్ సేవలు అందించే అంశాన్ని పరిశీలిస్తామని ఏడబ్ల్యూఎస్ ఎండీ తెలిపారు.

## దీపావళికి వైఎస్ జగన్ ఆసక్తికర సందేశం



అమరావతి: దీపావళి పండుగ.. హిందువులకు చాలా ప్రత్యేకమైన పండుగ. ఈ పండుగ ప్రతీ ఒక్కరికి సంతోషాలను, వెలుగులను అందించే పండుగ. అటువంటి దీపావళి పండుగను చేసుకునే ప్రజలకు రాజకీయ రంగ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిగారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. దీపావళి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. అటువంటి దీపావళిఅందరికీ మంచి చెయ్యాలని ఆకాక్షించారు. దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని వైఎస్ జగన్ కోరుకున్నారు. ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు ఆకాంక్షించారు. ఇదిలా ఉంటే చంద్రబాబు ప్రభుత్వం దీపావళి పండుగ సందర్భంగా సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమలులోకి తీసుకువచ్చింది. దీపం-2 పథకానికి రాష్ట్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన యేడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు. బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ లో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు.

## రాజధాని అమరావతి నిర్మాణ డిజైన్లలో ఎలాంటి మార్పులు లేవు: మంత్రి నారాయణ

విజయవాడ: రాజధాని అమరావతి నిర్మాణ డిజైన్లలో ఎలాంటి మార్పులు లేవని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నిర్మాణంలో ఏఐ టెక్నాలజీ వాడుతామని చెప్పారు. అమరావతి అభివృద్ధి పనుల కోసం నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31లోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. పాత టెండర్ల కాలపరిమితి ముగిసినందున న్యాయ పరమైన చిక్కులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. వచ్చే జనవరి నుంచి సీఆర్డీఏ ఆధ్వర్యంలో రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని పునరుద్ఘాటించారు. విజయవాడలోని అమరావతి కన్వెన్షన్ హాల్‌లో ప్రొఫైలింగ్ యాప్‌పై మెప్మా సిబ్బందికి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. పట్టణాలు, నగరాల్లో 28.56 లక్షల మంది మెప్మా సభ్యులు ఉన్నారని, డేటా అసమగ్రంగా ఉన్న నేపథ్యంలో వీరి సమాచారాన్ని పూర్తిస్థాయిలో సేకరించడమే ప్రొఫైలింగ్ యాప్ లక్ష్యమని చెప్పారు. యాప్ వల్ల వారి సంక్షేమం, అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఖజానా పూర్తిగా ఖాళీగా ఉన్నప్పటికీ అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. ఐదేళ్లలో ప్రజల ఆదాయం రెట్టింపు కావాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి నారాయణ అభిప్రాయపడ్డారు.

## ఆర్బీకే కేంద్రాలు, సిబ్బందిపై ప్రభుత్వం సంచలన నిర్ణయం..




అమరావతి: కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం ప్రకటనకు సిద్ధమైంది. జగన్ హయాంలో గ్రామాల్లో ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాలు కూటమి ప్రభుత్వ రైతు సేవా కేంద్రాలుగా మార్పు చేసింది. ఇప్పుడు వీటిని పెద్ద సంఖ్యలో రద్దు దిశగా అడుగులు వేస్తోంది. అదే విధంగా ఆ కేంద్రాల్లో పని చేసే సిబ్బందిని సైతం రేషనలైజేషన్ పేరుతో సర్దుబాటు చేయాలని భావిస్తోంది. వచ్చే కేబినెట్ లో ఈ మేరకు నిర్ణయం తీసుకునేందుకు కసరత్తు జరుగుతోంది. రైతు సేవా కేంద్రాలుగా మార్పు చేసిన ఆర్బీకే లను పెద్ద సంఖ్యలో రద్దు చేయటానికి అడుగులు పడుతున్నాయి. వాటిల్లో పని చేస్తున్న సిబ్బందిని సైతం మార్పులు చేయాలని డిసైడ్ అయింది. సిబ్బందిని మార్చటంతో పాటుగా అదనంగా ఉన్న వారిని వేరే కార్యక్రమాలకు కేటాయిస్తోంది. రాష్ట్రంలో 10,778 ఆర్ఎస్‌కెలు ఉండగా, రేషనలైజేషన్‌లో రెండు వేల వరకు రద్దు కానున్నాయని అంచనా. కాగా ఈ కసరత్తు గత ప్రభుత్వంలో నిరుడు ఖరీఫ్ సమయంలోనే మొదలైంది. కూటమి ప్రభుత్వం ఆర్‌కెఎస్‌ల సేవలను క్రమంగా తగ్గించాలని తలచింది. నేరుగా తామే ఆ పని చేస్తే రాజకీయంగా, ఉద్యోగుల పరంగా ఇబ్బందులు వస్తాయని భావించి గతంలో వైసిపి సర్కారు ఇచ్చిన ఉత్తర్వులను వ్యూహాత్మకంగా బయటికి తీసిన ప్రభుత్వం ఇప్పుడు అమలు దిశగా పావులు కదుపుతోంది. ప్రభుత్వం తాజాగా ప్రస్తుత ఖరీఫ్ లోపు రేషనలైజేషన్ పూర్తి కావాలని గడువు విధించింది. అక్టోబర్ 29 డెడ్‌లైన్ విధిస్తూ గత మార్గ దర్శకాలతో వ్యవసాయశాఖ కమిషనర్ మెమో ఇచ్చారు. అప్పుడు కసరత్తు చేసి మధ్యలో నిలిపేసిన జాబితాలనే జిల్లా అధికారులు (మిగతా 3వ పేజీలో)

## ప్రజలందరూ సరైన జాగ్రత్తలు పాటిస్తూ పండుగ జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల ,అక్టోబర్ 30 (రాయల్ జర్నలిజం) సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో దీపావళి హాపండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు. హాప్రజలకు, పోలీసు సిబ్బంది కి, మీడియా మిత్రులకు ఎస్పీ బుధవారం హాదీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారద్రోలి హా జీవితాల లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణసంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. హా చిన్నపిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా పెద్ద వాళ్ళ/ తల్లితండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఇంటిలోపల బాణాసంచా కల్చరాదన్నారు. టపాకాయలను చేతిలో పెట్టుకొని కాల్చకూడదని, కొవ్వొత్తి, అగరబత్తి లాంటి వాటిని టపాకాయలు కాల్చుటకు వినియోగించాలన్నారు. కాలని టపాకాయలను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదని అది ప్రమాదకరమని హెచ్చరించారు. గాజు సీసాలు, ఇనుప రేకులతో కూడిన డబ్బాలలో బాణసంచా కాల్చడం చాలా ప్రమాదకరమన్నారు. గడ్డివాములు, గుడెసల వద్ద టపాకాయలు కాల్చరాదన్నారు. టపాసులు కాల్చేటప్పుడు ముందు జాగ్రత్తగా ఎల్లప్పుడు నీటితో నిండిన బకెట్ ను దగ్గర ఉంచుకొనవలెనని సూచించారు. రోడ్డు వెంబడి వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా టపాసులు కాల్చుకోవా లన్నారు. వైద్య శాలల వద్ద బాణాసంచా కాల్చరాదన్నారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే డైల్ 100, 101, 112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాణా సంచా విక్రయ దుకాణాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.

## ఆడబిడ్డల కళ్ళలో ఆనందం దీపం 2.0 పథకం

### సీఎం చంద్రబాబు దీపావళి సందేశం!



అమరావతి: దీపావళి పండుగను విశేషంగా జరుపుకునే రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్ ఒకటి. ఈసారి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి దీపావళి పండుగకు చంద్రబాబు సర్కార్ ప్రజలకు కానుక అందించింది. ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇచ్చే దీపం 2.0 పథకానికి శ్రీకారం చుట్టింది. ఇక ఈ క్రమంలో తాజాగా దీపావళి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ఎక్స్ వేదికగా దీపావళి శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు తన ట్వీట్ లో ప్రజలు సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు ప్రజలందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు అని పేర్కొన్న చంద్రబాబు నరకాసుర సుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ ఇది అన్నారు. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకంతో ఈ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నాము అని ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలలో ఒక హామీ అమలు చేస్తున్నట్టు చెప్పారు. తెలుగింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం ముఖ్యోద్దేశ్యం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అర్హులైన ఆడబిడ్డలు ఇప్పటికే 'దీపం 2.0' పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారు అని ఆయన పేర్కొన్నారు. ఇది సంతోషం కలిగించే విషయం అని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు మీ నుంచి వస్తున్న స్పందనతో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసే స్ఫూర్తిని పొందుతున్నాము అని తెలిపారు. ఈ ఆనంద దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగు నింపాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ చంద్రబాబు పండుగ శుభాకాంక్షలు చెప్పారు. అలాగే దీపావళి కానుకగా తాము అందిస్తున్న దీపం 2.0 పథకం గురించి పేర్కొని మహిళలకు తాము ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు.

## టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు

### 24 మంది పాలక మండలి సభ్యులు వీరే



అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి నూతన ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు నియమితులయ్యారు. 24 మంది సభ్యులతో టీటీడీ పాలక మండలి ఏర్పాటు కానుంది. వీరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు, తెలంగాణ నుంచి ఐదుగురు, కర్ణాటక నుంచి ముగ్గురు, తమిళనాడు నుంచి ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఒక్కొక్కరికి బోర్డు అవకాశం కల్పించింది. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మన్?గా టీవీ5 అధినేత బీఆర్ నాయుడు నియమితులు కాగా, బోర్డు సభ్యులుగా మొత్తం 23 మందిని టీటీడీ బోర్డు నియమించింది. వారిలో ఏపీ నుంచి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, నన్నపనేని సదాశివరావు, జాస్తి పూర్ణ సాంబశివరావు, కోటేశ్వరరావు, మల్లెల రాజశేఖర్? గౌడ్?, జంగా కృష్ణమూర్తి, శాంతారామ్? నియమితులయ్యారు.

**తెలంగాణ నుంచి ఐదుగురుకి చోటు**

తెలంగాణ రాష్ట్రం నుంచి నన్నూరి నర్సిరెడ్డి, కృష్ణమూర్తి, బొంగునూరు మహేందర్‌రెడ్డి, అనుగోలు రంగశ్రీ, ఆర్ట్ డైరెక్టర్ ఆనందసాయికి అవకాశం దక్కింది. కర్ణాటక నుంచి దర్శన్, నరేష్‌కుమార్, జస్టిస్ హెచ్‌ఎల్ దత్‌లు బోర్డులో చోటు దక్కింది. తమిళనాడు నుంచి కృష్ణమూర్తి, పి.రామ్మూర్తి ఉన్నారు. మహా రాష్ట్ర నుంచి శ్రీ సౌరభ్ హెచ్. బోరా, గుజరాత్ నుంచి డాక్టర్ అదిత్ దేశాయ్ బోర్డు సభ్యులుగా వ్యవహరించనున్నారు.


రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పది రూపాయల బిళ్ళలు తప్పనిసరిగా తీసుకోవాలి : కలెక్టర్ వెట్రిసెల్వి



ఏలూరు, రాయల్ జర్నలిజం, అక్టోబర్ 30: రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలను అనుసరించి పది రూపాయల బిళ్ళలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. పలు దుకాణాల వారు పది రూపాయల బిళ్ళలు తీసుకోవడం లేదని సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు కలెక్టర్ కు విన్నవించారు. వెనువెంటనే స్పందించిన కలెక్టర్ చెల్లుబాటు లో ఉన్న పది రూపాయల బిళ్ళలు తీసుకోకపోతే చిల్లర సమస్య తలెత్తుతుందన్నారు. బ్యాంకుల ద్వారా, మీడియా ద్వారా పది రూపాయల బిల్లల చెల్లుబాటును ప్రజలకు విస్తృతంగా తెలియజేయాల న్నారు. ప్రజల్లో, దుకాణదారులలో పది రూపాయల బిళ్ళలు వాడకంలో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. ప్రజలను చైతన్య పరిచేందుకు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలన్నారు. అలాగే ఇటీవల కాలంలో కలెక్టర్ సమస్యల పరిష్కార ఫోన్ నెంబర్ ద్వారా కామవరపుకోట మండలం లో ఉన్న ఎండు చెట్లను తొలగించడం, సౌత్ సెంటర్లోని ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫారం పనులను పూర్తి చేసినందుకు కలెక్టర్ మరియు టీమ్ మెంబర్స్ కు సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు కృతజ్ఞతలు తెలియజేశారు.

# షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం కొరకు కదం తొక్కిన ఆదివాసీలు



జీలుగుమిల్లి రాయల్ జర్నలిజం అక్టోబర్ 30: రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలి .ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసి సేన, ఆదివాసి ఐక్య కార్యకరణ కమిటీ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం మండలం కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద బుధవారం ధర్నా. ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కు పి వీఎస్ నాయుడు వినతి పత్రం అందజేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆదివాసి ఐక్యకార్యచరణ కమిటీ, ఆదివాసీ సేన నాయకులు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం సాధనలో భాగంగా గత వారం రోజులుగా ఆందోళన చేస్తున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ బుట్టాయిగూడెం మండలం కేఆర్ పురం ఐటిడిఏ వద్ద ఐదు మండలాల ఆదివాసీలు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. ముందుగా ఐటిడిఏ పెరేడ్ గ్రౌండ్లో సమావేశమై అక్కడి నుండి ర్యాలీగా ఐటిడిఏ వద్దకు నినాదాలు చేస్తూ రావడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం చేయాలని ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారికి వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన నాయకులు పిఓ లేరని తెలిసి వచ్చేవరకు నిరీక్షిస్తామని చెప్పి ఆందోళన చేయటం జరిగింది. పోలవరం డిఎస్పీ వెంకటేశ్వరరావు సిఐ బి వెంకటేశ్వరరావు ఎస్ ఐ పరిస్థితిని పై అధికారులకు వివరించిన తదుపరి సుమారు రెండు గంటల తర్వాత పి ఓ నాయకులతో ఫోన్లో మాట్లాడి ఆదివాసుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు, ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షులు మడకం వెంకటేశ్వరరావు,ఆదివాసి ఐక్యకార్యచరణ కమిటీ ఏలూరు జిల్లా చైర్మన్ మొ డియం శ్రీనివాసరావు, సర్పంచులు కుంజా వెంకటేశ్వరరావు సరియం చెల్లయ్య , జోడే సత్య దుర్గ ప్రసాద్, మాలసి వెంకన్న బాబు, ఉయకే బొజ్జి, తెల్లం వెంకాయమ్మ, రవ్వ నాగు,పెడకం విజయలక్ష్మి, కుంజా దుర్గ, పోడియం లక్ష్మి, తెల్లం రాముడు ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కొమరం వెంకటేశ్వరరావు కుంజా కృష్ణంరాజు, తెల్లం లక్ష్మణరావు, రవ్వా బసవరాజు, కోరం సంజీవరావు, పోడియం కొవ్వాదయ్య, ఆదివాసి నిరుద్యోగులు కోటం లక్ష్మణరావు, కారం నవీన్, తోడం నాగరాజు, నూనె శివాజీ, కుంజా అరుణ్ కుమార్, రవికుమార్, సోదేం క్రాంతి కిరణ్ తెల్లం రమ్య, సవలం దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దీపావళిని జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



ఏలూరురాయల్ జర్నలిజంఅక్టోబర్ 30: జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను జరుపుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో మంచిని తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. దీపావళి పండుగ అంటే దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండుగను జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. బాణాసంచా విషయంలో పిల్లలపట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తమ తమ రంగాల్లో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని రాష్ట్రమంత్రి పార్థసారధి ఆకాంక్షించారు.

# ఐ కామర్స్ వ్యాపారాన్ని వినియోగదారులకు మరింత చేరువచేయడంలో ఓఎన్ డిసి కీలక భూమి..

నెలాఖరునాటికి పూర్తిచేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధిహామీ కార్యక్రమం (పిఎంఇజిపి) కింద పరిశ్రమల ఏర్పాటుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఇజిపి కింద ధరఖాస్తు చేసుకున్న పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించి ఏమైనా సమస్యలుంటే బ్యాంకర్ల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించాలన్నారు. సింగిల్ డెస్క్ కింద వివిధ పరిశ్రమల ఏర్పాటుకు 173 ధరఖాస్తులు రాగా వాటిలో166 వాటికి ఆమోదం తెలుపగా పెండింగ్ లో ఉన్న ఆరింటిని వెంటనే పరిష్కరించాలన్నారు. సింగిల్ డెస్క్ కింద వచ్చిన ధరఖాస్తులను బియాండ్ ఎస్ఎల్ఏ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వివిధ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూముల విషయంపై ఎపిఐఐసి, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ద్వారకాతిరుమల మండలం పి. కన్నాపురంలో శ్రీసర్వారాయ సుదర్శ్ లిమిటెడ్ కు సంబంధించి నీటి సరఫరాపై తీసుకోవల్సిన చర్యలపై సాంకేతిక పరమైన అంశాలతో కూడిన టెక్నికల్ రిపోర్టును సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం ఇ.ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఇ సిహెచ్ దేవప్రకాష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎల్ డిఎం డి. నీలాద్రి, ట్రాన్స్ కో ఎస్ఇ పి. సాల్మన్ రాజు, వ్యవసాయశాఖ జెడి హబీబ్ భాషా, ఉధ్యానశాఖ డిడి రామ్మోహన్, ఎపిఐఐసి జెడ్ఎం కె. బాబ్జి, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి విజయ్ కుమార్, మత్స్యశాఖ జెడి నాగలింగాచారి, పెప్సీ సభ్యులు ఎన్. వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు సిర్రా భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో దీపావళి వేడుకలు



ఏలూరు,రాయల్ జర్నలిజం అక్టోబర్ 30: స్థానిక బాలాజీ నగర్ శ్రీ చైతన్య పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు మంత్రి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థులు కృష్ణునిలా సత్యభామల వేషధారణ అందరిని అలరించారు. నరకాసురుని వధ దీపావళి పండుగగా జరుపుకుంటారని ప్రధానోపాధ్యాయులు వివరించారు. శ్రీరాముడు అరణ్యవాసం ముగించుకుని రాజ్యానికి తిరిగి వచ్చిన రోజు కాబట్టి దీపావళి పండుగ జరుపుకుంటారని మరొక ప్రతిదీ. దీపావళి అనగా దీపాల వరుస అని వెలుగు జ్ఞానానికి ప్రతీక అని విద్యార్థులకు వివరించారు... ఈ కార్యక్రమంలో విద్యార్థులు గోపికలల, సత్యభామల, శ్రీకృష్ణుల అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైల్వే సూపరిండెంట్ మాణిక్యం పదవీ విరమణ సత్కార సభ

## ముఖ్యఅతిథిగా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు వానపల్లి బాబురావు




ఆకివీడు,రాయల్ జర్నలిజం అక్టోబర్ 30: 36 సంవత్సరాలు సుదీర్ఘంగా, రైల్వేలో పనిచేసి ఎన్నో అవార్డులు తీసుకుని, మచ్చ లేకుండా, పదవి విరమణ చేయడం సామాన్య విషయం కాదని, పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు వానపల్లి బాబురావు అన్నారు. బుధవారం ఆకివీడు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రైల్వే సూపరెడ్డెంట్ గా ఆకివీడులో బాధ్యతలు నిర్వహించి ఈరోజు పదవి విరమణ చేసిన వర్దినేడి మాణిక్యం సత్కార సభ రైల్వే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అడ్డాల రమేష్ అధ్యక్షతన, ఘనంగా నిర్వహించారు. రైల్వే సిబ్బంది, బంధువులు, స్నేహితులు, ఆకివీడు ప్రజలు ఆయనకు ఘన సత్కారం తీశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1988 రాయచూర్ లో మొట్టమొదటిగా రైల్వేలో జాయిన్ అయ్యి, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, విజయవాడ, ఆకివీడులలో 36 ఏళ్ళు సుదీర్ఘ సేవలందించారన్నారు. ఎప్పుడూ నవ్వుతూ ఉండే మాణిక్యం నచ్చలేకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, ఎన్నో అవార్డులు తీసుకున్నారన్నారు. పదవి విరమణ అనంతరం, ఆయురారోగ్యాలతో జీవించాలని పలువురు ఆకాంక్షించారు. పదవి విరమణ చేసిన మాణిక్యంమాట్లాడుతూ, ఆకివీడులో ఆరు సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించానని, ప్రజలు, అధికారులు, సిబ్బంది, ఎంతో సహకారం అందించారని, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు వాడపల్లి మోహన్, డివి రమణమూర్తి, బొబ్బిలి బంగారయ్య, కొట్టు ఆంజనేయులు, గుర్రం శ్రీనివాసరావు, రైల్వే సిబ్బంది, రైల్వే బుకింగ్ అధికారి నం నందే శ్వరరావు, తాతారావు, ఆకివీడు రైల్వే సూపరిండెంట్ సురేష్ కుమార్, తోట రంగారావు, సింగలూరి చిట్టిబాబు, నరసాపురం రిటైర్డ్ సూపర్నెంట్ సుధాకర్, నరసాపురం ప్రస్తుత సూపరిడెంట్ మధు, ఆకివీడు బుకింగ్ స్టాఫ్, కోటేశ్వరరావు, మీనా, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో రాష్ట్ర అభివృద్ధి: తోట సీతారామలక్ష్మి



భీమవరం,రాయల్ జర్నలిజం అక్టోబర్ 30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం పట్టణం బలుసుమూడి 29,30,31,32 వార్డులలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమాన్ని తోట సీతారామలక్ష్మి ప్రారంభించి మాట్లాడుతూ 100 రూపాయలతో టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద భీమా నష్టపరిహారం మరియు సంబంధిత కుటుంబ సభ్యులకు విద్యా,వైద్య, ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని జిల్లాలో అత్యధికంగా భీమవరం నియోజకవర్గంలో 2 లక్షల 50 వేల ఓటర్స్ ఉన్నారని టిడిపి అధిష్టానం నిర్ణయించిన సభ్యతలకంటే అధిక సంఖ్యలో సభ్యతాలు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.క్లస్టర్ ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ పామర్తి వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు తెదేపా సభ్యత్వం తీసుకొని పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్ భూపతిరాజు బుజ్జిరాజు, వార్డ్ కమిటీల అధ్యక్షులు వీరమల్లు వెంకటరమణ, పొట్రు రాంబాబు, పులూరి పూర్ణచంద్రజోషి,బొక్క శ్రీనివాస్, తలుపురి బాలయ్య, కొడవలి సత్యనారాయణ, మరపట్ల శ్యాంబాబు, ఎండి ఫిరోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



దిల్లీ/ ఏలూరు ,రాయల్ జర్నలిజం అక్టోబర్ 30: ఏలూరు జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు మరియు మీడియా మిత్రులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి పర్వదినం సిరుల తల్లి లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ప్రతి ఇంటిపై కురిసి, ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. రైతులు, యువత, మహిళలకు కూటమి ప్రభుత్వంలో కొత్త అవకాశాలు కల్పిస్తూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎల్లప్పుడు తన అండదండలు ఉంటాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ దీపావళి కానుకగా దీపం పథకం ద్వారా అక్కాచెల్లెమ్మలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లులను ఉచితంగా అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల జీవితాల్లో నూతన వెలుగులు నింపారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈ దీపావళి పండుగ కష్టాల చీకట్లు తొలగిపోయి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. చిన్నారులు, యువత బాణసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యువతకు సూచించారు.

# ఘనంగా జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము జన్మదిన వేడుకలు



జీలుగుమిల్లి,,రాయల్ జర్నలిజంఅక్టోబర్ 30:జీలుగుమిల్లి మండల యువ నాయకులు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము జన్మదిన వేడుకలు ఆయన ఇంటి వద్ద మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని జనసైనికులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై రామకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ తాత గారైన పసుపులేటి సూర్యనారాయణ (మునసూబ్) వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న యువ నాయకుడు రాము అని కొనియాడారు. యువకుడైన రాము జనసేన పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు సాధించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. రాముకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, సీనియర్ నాయకులు కరాటం రాంబాబు, కరాటం సాయి, చిర్రీ కృష్ణయ్య, పసుపులేటి ప్రసాద్, ఎంపిటిసి నాలి శ్రీను, టిడిపి మండల అధ్యక్షులు సుంకుమల్లి సాయి, మాజీ వైస్ ఎంపీపీ గూడపాటి అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ చిర్రి వెంకటేశ్వరరావు, పసుపులేటి కృష్ణమోహన్ ,కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, టీ. నర్సాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు, బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, సీనియర్ నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, పలువురు అధికారులు, జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు, రాయల్ జర్నలిజం అక్టోబర్ 30: స్థానిక కలెక్టరేట్ లో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ లు భద్రపరిచే గోడౌన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోదాము యొక్క తాళములు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్ ను పరిశీలించి అందులో సంతకం చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# దీపావళి టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి..

## దీపావళి పండుగ సందర్భంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

## కంట్రోల్ రూమ్ నెం. 9491041428: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



ఏలూరు, రాయల్ జర్నలిజంఅక్టోబర్ 30: దీపావళి పండుగ సందర్భంగా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఏలూరు కలెక్టరేట్ లో 9491041428 నెంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈ అత్యవసర కంట్రోల్ రూమ్ ఈనెల 31వ తేదీ వరకు నిర్వహించబడుతుందన్నారు. ఎక్కడైనా, ఏవైనా ప్రమాధాలు సంభవిస్తే కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలన్నారు. సంబంధిత సిబ్బంది ఆసమాచారాన్ని ఆయా తహశీల్దార్లకు వెంటనే తెలియజేయాలన్నారు. దీపావళి పండుగ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండి క్రాకర్స్ కు సంబంధించిన అత్యవసర కేసులపై తక్షణమే స్పందించాలన్నారు. బాణాసంచా సామగ్రి విక్రయించే దుకాణాల వద్ద అవసరమైన అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. దుకాణాలు నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసిందీలేనిది ఆర్డిఓలు నిర్ధారించుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం, పరిశుభ్రత విషయాలపై సంబంధిత మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# దీపావళి పండుగ - తస్మాత్ జాగ్రత్త!



మార్కెట్లలో దీపావళి సందడి రోజు రోజుకు పెరుగుతుంది. దీపావళి రోజున, లక్ష్మీ దేవిని, సంపదకు అధిపతి అయిన కుబేరుని పూజిస్తారు. ఆచారాల ప్రకారం లక్ష్మీ దేవిని పూజించడం ద్వారా, సంవత్సరం పొడవునా ఇంట్లో సానుకూల శక్తి వస్తుంది. సంపద పెరుగుతుందని ఒక నమ్మకం



( బచ్చు కృష్ణ కిషోర్, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ) ఏలూరు : జిల్లా కేంద్రంలో దీపావళి పండుగ సందడి నెలకొంది. దీపావళి పర్వదినంను ఘనంగా జరుకునేందుకు పూజ, అలంకరణ వస్తువులు, టపాసులు, నూతన వస్త్రాల కొనుగోళ్లతో వ్యాపారసంస్థలన్నీ కళకళలాడుతున్నాయి. ప్రధానంగా స్టేషనరీ దుకాణాలు, వస్త్ర దుకాణాలు, పూజా సామాగ్రి విక్రయకేంద్రాలు, స్వీటు దుకాణాల్లో సందడి నెలకొంది. ఉదయం నుంచి కొనుగోలు దారులతో మార్కెట్ సందడిగా మారింది. లక్ష్మిపూజలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన సామగ్రిని కొనుగోలు చేశారు. మార్కెట్‌లో పూల దుకాణాలు, ప్రమిదల విక్రయ కేంద్రాలు వెలిశాయి. వివిధ ఆకృతుల ప్రమిదలు ఆకట్టుకున్నాయి. వ్యాపార, వాణిజ్య సముదా యాలు రంగురంగులతో తీర్చిదిద్దుతూ విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇక నగరంలో టపాసుల విక్రయ దుకాణాలు వెలిశాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా టపాసులను కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో రావడంతో టపాసుల దుకాణాల వద్ద సండి నెలకొంది. పండుగ సందర్భంగా బస్టాండు ప్రయాణికులతో కిక్కిరిసి పోయింది. పండుగవేళ సొంత గ్రామాలకు రాకపోకలు చేసే ప్రయాణికులతో బస్టాండు ఆవరణ కిక్కిరిసి పోయింది. మార్కెట్‌లో ఎక్కడ చూసినా దీపావళి శోభ సంతరించుకుంది. దీపావళి పండుగంటేనే సరదాల పండుగగా చెప్పవచ్చు. విజయానికి ప్రతికగా ఆనందోత్సహాల మధ్య ఈ పండుగను చిన్నవారి నుండి పెద్దవారి వరకు అందరూ ఉత్సాహంగా జరుపుకుంటారు. అమావాస్య చీకట్లను పారద్రోలుతూ టపాసుల మోతలు, వెలుగులతో పండుగ సంబరాలను అంబరాన్ని అంటుతాయి. అనందంగా జరుపుకునే ఈ పండుగలో జాగ్రత్తలు పాటించటం కూడా అంతే ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవటం తప్పనిసరి.

**బాణా సంచాకాల్చే సమయంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలు**

1. బాణా సంచాల కాల్చే సమయంలో ముంస్తుగా ఒక బకెట్ తో నీళ్ళు సిద్ధంగా పెట్టుకోవాలి. ఎందుకంటే కొన్ని సందర్భాల్లో మంటలు వ్యాపించినప్పుడు వాటిని ఆర్పేందుకు నీరు అవసరమౌతుంది. మండే పదార్థాలకు దూరంగా బహిరంగ ప్రాంతాన్ని ఎంచుకోవాలి. బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలు వాటికి కొంచెం దూరంగా ఉండేలా చూసుకోవాలి

2. మనం కాల్చే బాణా సంచా పర్యావరణ హితమైన పదార్థాలతో తయారు చేసిన వై ఉండే విధంగా చూసుకోవాలి. లేదంటే వాటి వల్ల వెలువడే కాలుష్య కారకాలు మనతోపాటు, ఇతరులకు హానికలిగించే ప్రమాదం ఉంటుంది. అందుకే గ్రీన్ కాకర్స్ ను ఎంచుకోవటం మంచిది.

3. దీపావళి టపాసులు కాల్చే వారు వారు ధరించే దుస్తుల విషయం జాగ్రత్తలు పాటించాలి. సాధ్యమైనంత వరకు టీ షర్టులు, జీన్స్ వంటి దుస్తులు కాకుండా బాగా వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవటం మంచిది. క్రాకర్స్ పొడులు పడటకుండా కళ్ళకు అద్దాలి ధరించాలి.

4. పెద్ద పెద్ద బాణా సంచాలను కాల్చే సమయంలో చిన్నాలవెన్నంటే పెద్దలు ఉండటం మంచిది. పెద్దల సమక్షంలోనే వారు వాటిని కాల్చేలా చూసుకోవాలి. వారికి కావాల్సిన సహాయం పెద్దలు అందించాలి. ఒంటరిగా వదిలి వేసే ప్రయత్నం చేయొద్దు.

5. టపాసులు కాల్చే సమయంలో పాదరక్షలు ధరించాలి. ఏమైన గాయాలు అయితే వెంటనే సమీపంలోని వైద్యుల వద్దకు వెళ్ళి చికిత్స పొందాలి. నాణ్యతకలిగిన, లైసెన్సు కలిగిన దుకాణాల్లో మాత్రమే దీపావళి మందుగుండు సామాగ్రిని కొనుగోలు చేయాలి.

6. బాణా సంచా కాల్చేసమయంలో ఒకరిని చూసి మరొకరు పోటీపడి కాల్చటం మంచిది కాదు . కొన్ని సందర్భాల్లో ఇలాంటివే ప్రమాదాలు చోటుచేసుకోవడాని కి కారణంగా మారతాయి.

7. మద్యం సేవించి బాణా సంచా కాల్చరాదు. మద్యం సేవించడం వల్ల మెదడు సరిగ్గా కండిషన్ లో ఉండదు. ఆ సమయంలో టపాసులు కాలిస్తే.. ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటుంది.

8. గాలు బాగా విస్తున్న సమయంలో టపాసులు కాల్చటం అంతమంచిది కాదు. ఎందుకంటే గాలి వీస్తున్న సమయంలో టపాసులు కాల్చితే నిప్పురవ్వలు సమీపంలోని గుడిసెలపై, గడ్డి వాములపై, ఇళ్ళపై పడి అగ్రిప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉంటుంది.

9. చర్మంపై నిప్పురవ్వలు పడినా, కాలిన గాయాలైన వైద్యుల వద్దకు వెళ్ళి చికిత్స పొందాలి. సొంతవైద్యం ఏమాత్రం మంచిది కాదని గుర్తుంచుకోవాలి.

## తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న భోగి రెడ్డి రమేష్ రెడ్డి



బాపట్ల ,అక్టోబర్ 30 (రాయల్ జర్నలిజం)బాపట్ల పట్టణంలో ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం బాపట్ల నియోజకవర్గశాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీద గా తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత పత్రాన్ని బాపట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్, సీనియర్ న్యాయవాది భోగి రెడ్డి రమేష్ రెడ్డి కు అందజేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుఅందిస్తున్న ఎమ్మెల్యే



భట్టిప్రోలు, అక్టోబర్ 30 (రాయల్ జర్నలిజం) ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) నుండి అమర్తలూరు మండలం మోపర్రు గ్రామానికి చెందిన సబ్బినేని కల్పన అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్ ను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపం లో రూ. 23వేల 400 మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని సబ్బినేని కల్పన కుటుంబ సభ్యులకు చెక్కు రూపం లో బుధవారం మాజీ మంత్రి,వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు అందించారు.

## గ్రామాల్లో పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలి



వేమూరు,అక్టోబర్ 30 (రాయల్ జర్నలిజం) గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం కోసం అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీపీ యెల్లమటి మోహన్రావు తెలియజేశారు, బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యల్లమాటి మోహన్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.సమావేశంలో మండల గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు సమావేశంలో విశదీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మోహన్ రావు మాట్లాడుతూ అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలని, గ్రామ పంచాయతీలో సత్వరం పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరును వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు షేక్ బాజీ,,ఎంపీడీవో శ్రీమన్నారాయణ, తహసిల్దార్ సుశీల, లలోఎంఈఓ వెంకటేశ్వరరావు,, రోజ్యాండ్, ఏవో సునీత, యు ఆర్ డి శేఖర్, ఎంపీటీసీలు సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్బీకే కేంద్రాలు, సిబ్బందిపై ప్రభుత్వం సంచలన నిర్ణయం..

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్‌కు పంపుతున్నట్లు తెలుస్తోంది. అర్బన్‌లో, సెమీ అర్బన్‌లో, పెద్ద గ్రామ పంచాయతీలలో ఎన్ని వార్డు సెక్రటేరియట్‌లు ఉన్నా ఒక్క ఆర్ఎస్‌కెకి పరిమితం చేశారు. ఒక ఆర్ఎస్‌కె పరిధిలో సరాసరి మైదాన ప్రాంతాల్లో వెయ్యి-1,500 ఎకరాల విస్తీర్ణం, ఏజెన్సీలో 600-800 ఎకరాలుగా నిర్ణయించారు. కాగా ఈ గైడ్‌లైన్స్ చాలాచోట్ల గతంలో అమలు చేయలేదు. అత్యధికంగా 3 వేల ఎకరాల వరకు, అతి తక్కువ 600 ఎకరాలుగా పరిధులు నిర్ణయించారు.మార్గదర్శకాల ప్రకారం హార్టికల్చర్ పంటలు అత్యధికంగా ఉన్న చోట విలేజి హార్టికల్చర్ అసిస్టెంట్ (విహెచ్ఎ), సెరీ కల్చర్ ఎక్కువుంటే విలేజి సెరీకల్చర్ అసిస్టెంట్ (విఎస్ఎ), మిగతాచోట్ల విలేజి అగ్రికల్చర్ అసిస్టెంట్ (విఎఎ)ని వేయాలి. కసరత్తులో పంటలతో నిమిత్తం లేకుండా సిబ్బందిని కేటాయించారు. హేతుబద్ధీకరణలో వివిఎ, విహెచ్ఎ, విఎస్ఎ, ఎఇఒ, ఎంపిఇఒలను పరిగణనలోకి తీసు కున్నారు. రేషనలైజేషన్‌లో అర్బన్ ఆర్‌బికెలలో తప్పనిసరిగా ఎఇఒలు, ఎంపిఇఒలనే వేయాలని నిబంధన పెట్టారు. అదనపు సిబ్బందిని అవసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేస్తామంటున్నారు. అయినప్పటికీ తమను ఉంచుతారా తీసేస్తారా అనే ఆందోళన సిబ్బందిలో మొదలైంది.

## ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలి

### జిల్లా కలెక్టర్ శ్రీ జె వెంకట మురళి




బాపట్ల,అక్టోబర్ 30 ( రాయల్ జర్నలిజం) జాతి ఐక్యతకు పునాదులు వేసిన గొప్ప నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పరిష్కరించుకుని బుధవారం స్థానిక బాపట్ల పట్టణంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతోపాటు జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె పాల్ కుమార్, స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి పాత బస్టాండ్ హొకూడలి వరకు ప్రదర్శన సాగింది. అనంతరం జాతి ఐక్యతపై విద్యార్థులు, ప్రజలతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. మనమంతా సోదర భావం ఐక్యతతో మెలగాలంటూ విద్యార్థులు చెయ్యి చెయ్యి పట్టుకుని మానవహారం నిర్వహించారు.ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. దాస్య శృంఖలాలలో చిక్కుకుని సంక్షోభంలో ఉన్న భారత దేశానికి స్వాతంత్రం కావాలని భగత్ సింగ్ నుంచి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పారదోలిన గొప్ప మహనీయులు భారత్ లో ఉన్నారని చెప్పారు. స్వాతంత్రం ఇచ్చినట్లు బ్రిటిష్ వారు ప్రకటించినప్పటికీ 500 సంస్థానాలకు అధికారాలు ఇవ్వడంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. వందలాదిమంది మృత్యువాత పడడంతో ఎంతో చాకచక్యంగా భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవహరించారన్నారు. సంస్థానాలపై సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ఉక్కుమనిషిగా సైనిక చర్యలతో జాతి ఐక్యతకు బాటలు వేశారని తెలిపారు. ఆయన చూపిన ఐక్యత మార్గంలో భారత్ నడుస్తూ ప్రపంచ దేశాల సరసన ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడిందని అభివర్ణించారు. జాతి నాయకుల పోరాటాలు, ఉద్యమాల కృషితో దేశం పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. జాతి మొత్తం ఐక్యతతో మెలగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్ డి ఓ పి.గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ 5 వ వార్షికోత్సవ వేడుకలు



బాపట్ల, అక్టోబర్ 30 ( రాయల్ జర్నలిజర్) బాపట్ల పట్టణంలోని మూడో వార్డు రెల్లి కాలనీ వీధిలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఐదో వార్షికోత్సవం సందర్భంగా బుధవారం బాపట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వాయ కార్యకర్త నా మన వెంకట శివన్నారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం




బాపట్ల,అక్టోబర్ 30 ( రాయల్ జర్నలిజం) బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవంను ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమమును ప్రతి సంవత్సరం జరుపుతున్నామని తెలిపారు. భారతదేశం ఏకీకరణ సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. భారతదేశం ఎల్లప్పుడు సమర్ధవంతమైన సున్నితమైన అప్రమత్తంతో ఉంటూ అందరిని కలుపుకునే తత్వంతో అభివృద్ధి చెందాలని పటేల్ కోరుకునే వారని కావున విద్యార్థులు ఆయన స్ఫూర్తితో పూర్తి శక్తి సామర్థ్యాలు పెంచుకొని దేశ నిర్మాణానికి పాటుపడాలని తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మాట్లాడుతూ భారతదేశం యొక్క రాచరిక రాష్ట్రాలను ఒకే దేశంగా ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి స్వాతంత్ర్యానంతర దేశం యొక్క గుర్తింపును రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు దేశ సమైక్యత సారథి అని సమగ్రత వారదని తద్వారా విద్యార్థులు జాతీయ సమైక్యత వాదం పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఐక్యత నడక ,ఐక్యత పరుగు మరియు జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేసినారు. ఈ కార్యక్రమమునకు కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ కె.రాజేంద్ర మరియు వై శృతి మరియు అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు.

## భూగర్భ నిధుల కోసం భూమి త్రవ్వకాలు

### భయాందోళనలో గ్రామ ప్రజలు: తహసిల్దార్ కు ఫిర్యాదు



భట్టిప్రోలు, అక్టోబర్ 30 (రాయల్ జర్నలిజం) బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామ శివారులో భూమిని అక్రమ తవ్వకాలతో శిదిలం చేస్తున్నారని కేవలం భూగర్భ నిధులు ఉన్నాయన్న నెపంతో ఈ త్రవ్వకాలు జరుపుతున్నట్లు స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి పీజీ అరుణ్ శాస్త్రి మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుప్తనిధుల అన్వేషణలో భాగంగా ఈ త్రవ్వకాలను నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారన్నారు. అంతేకాకుండా ఆ ప్రదేశాన్ని సందర్శించిన వారికి దానిపై ప్రచారం చేసిన వారికి ప్రాణహాని ఉందంటూ పుకార్లు ఊర్లో హల్చల్ చేస్తున్నాయని ఆయన తెలిపారు. దీనితో సదరు విషయంపై స్పందించడానికి గ్రామస్తులు గాని స్థానికులు కానీ ఆసక్తి చూపటం లేదని తెలిపారు. కానీ స్థానిక నాయకులు కేవలం మట్టిని త్రవ్వి అమ్ముకోవడానికి మాత్రమే ఈ త్రవ్వకాలు జరిపామంటూ బుకాయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటి వెనక ఉన్న అంతర్యం ఏమిటో తెలుసుకోవాలని గ్రామస్తులకు ఉన్నప్పటికీ ప్రాణ భయంతో ఆ ప్రదేశానికి వెళ్లలేకపోతున్నారని దీనిపై సంబంధిత అధికారులు తగిన విచారణ జరిపి సరైన నిర్ణయం ప్రకటించి ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వాల్సిన అవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై సత్వరమే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో మూడు విమానాలకు బాంబు బెదిరింపులు..



హైదరాబాద్ : శంషాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలాన్ని రేపుతున్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు, సిబ్బంది విమానాల్లో తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్లాల్సిన రెండు ఇండిగో విమానాలు, చెన్నై నుంచి హైదరాబాద్ వస్తున్న ఎయిర్ ఇండియా విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో శంషాబాద్ ఎయిర్ పోర్టులో సీఐఎస్ఎఫ్ వర్గాలు అప్రమత్తమయ్యాయి. మూడు విమానాల్లో సీఐఎస్ఎఫ్ సెక్యూరిటీ అధికారులు తనిఖీలు చేశారు. ఇదిలా ఉండగా, వారం పది రోజులుగా పలు విమానాలకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. బెదిరింపు కాల్స్తో అప్రమత్తమవుతున్న అధికారులు విస్తృతంగా తనిఖీలు చేయగా, ఎక్కడా పేలుడు పదార్థాలు లేకపోవడంతో ఫేక్ బెదిరింపు కాల్స్గా నిర్ధారణకు వస్తున్నారు. బెదిరింపు కాల్స్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దీపావళి నాడు పెట్రోలియం మంత్రి భారీ బహుమతి.. పెట్రోల్ పై రూ.5 తగ్గించే ఛాన్స్

న్యూఢిల్లీ : పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ మరోసారి సామాన్యులకు భారీ ఆశలు కల్పించారు. రానున్న రోజుల్లో పెట్రోల్ ధర రూ.5 వరకు తగ్గే అవకాశం ఉంది.అలాగే దేశంలో డీజిల్ ధర రూ.2 తగ్గనుంది. ఈ విషయాన్ని స్వయంగా పెట్రోలియం మంత్రి తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా తెలియజేశారు. చివరిసారిగా మార్చి నెలలో పెట్రోల్, డీజిల్ ధరల్లో రూ.2 తగ్గింపు కనిపించింది. అయితే, ప్రస్తుతం ముడి చమురు ధర బ్యారెల్‌కు 71 డాలర్లుగా ఉంది. పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుకు సంబంధించి హర్దీప్ సింగ్ పూరి ఎలాంటి సూచనలు ఇచ్చారో తెలుసుకుందాం. ధన్‌తేరస్ శుభ సందర్భంగా పెట్రోలు పంపు డీలర్లకు చమురు కంపెనీలు అందించిన భారీ బహుమతికి హృదయపూర్వక స్వాగతం అని హర్దీప్ సింగ్ పూరి తన ఎక్స్ హ్యాండిల్‌లో తెలిపారు. ఏడేళ్లుగా ఉన్న డిమాండ్ నెరవేరింది. ఇకపై వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయని, అయితే పెట్రోలు, డీజిల్ ధరలను మాత్రం పెంచబోమని చెప్పారు. సుదూర ప్రాంతాలలో (చమురు మార్కెటింగ్ కంపెనీల పెట్రోల్, డీజిల్ డిపోలకు దూరంగా) ఉన్న వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చేలా అంతర్-రాష్ట్ర సరుకు రవాణాను హేతుబద్ధీకరించడానికి చమురు కంపెనీలు కూడా ఒక ప్రధాన నిర్ణయం తీసుకున్నాయి.

**పెట్రోల్ ధర రూ.5 తగ్గే అవకాశం**

ఒడిశాలోని మల్కన్‌గిరిలోని కూనన్‌పల్లి, కలిమెలలో పెట్రోల్‌పై రూ.4.69, రూ.4.55, డీజిల్‌పై రూ.4.45, రూ.లు తగ్గిస్తున్నట్లు హార్‌దీప్‌సింగ్ పూరి తన ఎక్స్ హ్యాండిల్‌పై ఉదాహరణలతో సమాచారం అందించారు. అదేవిధంగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాలో పెట్రోల్ ధర రూ.2.09 తగ్గగా, డీజిల్ ధర రూ.2.02 తగ్గనుంది. డీలర్ కమీషన్ పెంపు వల్ల ఇంధన ధరలను పెంచకుండా ప్రతిరోజూ దేశవ్యాప్తంగా ఉన్న మా ఇంధన రిటైల్ అవుట్‌లెట్‌లను సందర్శించే సుమారు 7 కోట్ల మంది పౌరులకు మెరుగైన సేవలు అందించబడతాయి. గత 7 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌ను నెరవేర్చడం వల్ల దేశవ్యాప్తంగా 83,000 పెట్రోల్




పంపుల్లో పనిచేస్తున్న పెట్రోల్ పంప్ డీలర్లు, సుమారు 10 లక్షల మంది ఉద్యోగుల జీవితాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

**6 రాష్ట్రాల్లోని అనేక నగరాల్లో పెట్రోలు చౌక**

సరుకు రవాణాలో హేతుబద్దీకరణ కారణంగా, బీజాపూర్ నుండి ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా వరకు అర డజను నగరాల్లో పెట్రోల్ ధర రూ. 2.09 నుండి రూ. 2.70 వరకు తగ్గుతుంది. డీజిల్ ధర రూ. 2.02 నుండి రూ. 2.60 తగ్గుతుంది. అరుణాచల్ ప్రదేశ్ లోని లుమ్లా, టుటింగ్, తవాంగ్, జాంగ్, అనిని, హయులియాలో పెట్రోల్ ధర వరుసగా రూ.3.96, రూ.3.47, రూ.3.72, రూ.3.47, రూ.3.02 మరియు రూ.2.48 తగ్గుతుంది. డీజిల్ ధర రూ.3.12, రూ.3.04, రూ.2.89, రూ.2.65, రూ.2.63, రూ.2.15 తగ్గుతుంది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని కాజాలో పెట్రోల్‌పై రూ.3.59, డీజిల్‌పై రూ.3.13 తగ్గింది. ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ధామ్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.3.83, డీజిల్ ధర రూ.3.27 తగ్గనుంది. మిజోరంలోని మూడు ప్రాంతాల్లో పెట్రోల్ ధర రూ. 2.73, డీజిల్ రూ. 2.38 తగ్గుతుంది. ఒడిశాలోని 9 ప్రాంతాల్లో పెట్రోల్‌పై రూ.4.69, డీజిల్‌పై రూ.4.45 తగ్గింది. వీటితో పాటు మరో నాలుగైదు రోజుల్లో మిగతా రాష్ట్రాల్లో కూడా పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గుతాయని మంత్రి వ్యాఖ్యల ద్వారా అర్థం అవుతుంది.

# అఘోరి నాగసాధు సంచలనం నిర్ణయం.. నవంబర్1 ఉదయం 9 కి..!



హైదరాబాద్ : గత కొన్ని రోజులుగా తెలంగాణాలో అఘోరి నాగసాధు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో ఓ వ్యక్తి అమ్మవారి విగ్రహం ధ్వంసం చేయడం , ఆ కారణంగా ప్రక్షాళన పేరుతో అఘోరి నాగసాధు అక్కడకి రావడం , ఒంటి కాలి మీద నిల్చుని ప్రత్యేక పూజలు చేయడం , ఆ తర్వాత ఎన్నో ఇంటర్వ్యూలను కూడా ఇవ్వడం జరిగింది.ఆ ఇంటర్వ్యూలు ఎన్నో వివాదాలకు , చర్చలకు దారి తీశాయి. మీడియా , సోషల్ మీడియా లో అఘోరి నాగ సాధు హాట్ టాపిక్ గా మారింది. ఆమె నిజమైన అఘోరి కాదు అంటూ కూడా పలువురు తేల్చి చెప్పారు. ఆఖరికి తన తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేశారు. ఇన్ని జరిగిన తర్వాత కూడా ఆమె మాత్రం తానూ అఘోరినే అంటూ అదే మాట మీద ఉన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడడమే తన లక్ష్యం అంటూ చెప్పుకొస్తుంది. వరుస ఇంటర్వ్యూల తర్వాత ఆమె కేదార్నాథ్ కు వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కూడా అక్కడి నుంచి పలు వీడియోలు , ఆడియోల ద్వారా సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోనే ఉంది.ఇక్కడ ఇంత రచ్చ జరిగింది కాబట్టి ఆమె మళ్ళీ ఇక్కడికి అడుగుపెట్టే అవకాశం లేదని.. అంతా భావించారు. కానీ , అందరికి షాక్ ఇస్తూ ఆమె ఊహించని నిర్ణయం తీసుకుంది. తాజాగా ఆమె మరోసారి తెలంగాణాలో అడుగుపెట్టినట్లు సమాచారం. అంతే కాకుండా ఆమె ఓ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు కూడా తెలుస్తుంది. నవంబర్ 1 శుక్రవారం ఉదయం 9 గంటలకు అదే ముత్యాలమ్మ ఆలయం ముందు.. ఆత్మార్పణ చేసుకుంటానని అఘోరి నాగ సాదు వెల్లడించింది. ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వ్యక్తులను ఆమెకు అప్పగించాలని.. ప్రభుత్వం దానిపై ఏమి స్పందించడం లేదని.. హిందూ సంప్రదాయం కోసం ఇంత చేస్తున్న తనని మాత్రం విమర్శిస్తున్నారంటూ.. తనపై వస్తున్న ఆరోపణలు నిజం కాదని వాపోయింది. ఇవన్నీ తుడిచిపెట్టుకు పోవాలన్నా.. సనాతన ధర్మాన్ని రక్షించాలన్నా.. తానూ ఆత్మర్పణ చేసుకోక తప్పదని ఆమె ప్రకటించింది. ఒకవేళ మరణం నుంచి బయట పడితే సృష్టిని మార్చుకుంటానని.. లేదయ్యా శివయ్య పాదాల దగ్గరకు చేరిపోతానని చెప్పుకొచ్చింది.హిందూ సంప్రదాయం , సనాతన ధర్మం కాపాడడానికి మాత్రమే తానూ ఇక్కడకి వచ్చానని.. తనపై ఇలాంటి అబాండాలు వేయడం సరైనది కాదని ఆమె చెప్పారు. గత కొన్ని రోజులుగా ఆమె ఎన్నో మాటలు చెప్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఏకంగా పలానా రోజు పలానా టైం కు ఆత్మార్పణ చేసుకుంటానని నిక్కచ్చిగా చెప్పడంతో.. ఈ వార్తా అందరిని కలవరపెడుతుంది. అసలు ఆరోజున ఏం జరగబోతుంది.. చెప్పినట్లుగానే ఆమె చేసి చూపిస్తుందా.. అని అందరు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ రెండు రోజుల్లో ఇంకా ఏదైనా జరిగే అవకాశం లేకపోలేదు. ఈలోపు అఘోరి నాగసాదు తన నిర్ణయాన్ని మార్చుకుంటుందా లేదా అనుకున్నట్లుగానే చేస్తుందా అనేది తెలియాల్సి ఉంది. మరి ఈ విషయంపై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# ఏలియన్స్ భూమిపైకి వచ్చారు.. ఇస్రో ఛైర్మన్ సంచలన ప్రకటన

అమరావతి : ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఛైర్మన్ ఎస్ సోమనాథ్ ఇటీవల పాడ్‌కాస్ట్‌లో పెద్ద ప్రకటన చేశారు. ఈ పోడ్‌కాస్ట్‌లో గ్రహాంతర నాగరికతల ఉనికి గురించి చర్చించారు.విశ్వంలో గ్రహాంతర వాసులు ఖచ్చితంగా ఉన్నారని.. వారి నాగరికతలు వివిధ రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సోమనాథ్ చెప్పారు. ఏలియన్స్ కు సంబంధించిన చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు.గ్రహాంతరవాసులు మన గ్రహంపైకి వచ్చారా? అని పోడ్‌క్యాస్టర్ రణవీర్ అల్లాబాడియా సోమనాథ్‌ను అడగ్గా.. "అవును. ఇది వచ్చారని ఆయన అంగీకరించారు. గ్రహాంతరవాసులు మన భూమిని సందర్శించారనడంలో తనకు ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. కానీ తన దగ్గర దానికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేవన్నారు. గ్రహాంతరవాసులు నిజంగానే ఉన్నారని.. వారు సాంకేతికతలో మావులకంటే ముందు ఉన్నారు.మానవాళి సాంకేతిక అభివృద్ధిపై దృష్టిని ఆకర్షించిన సోమనాథ్, వంద సంవత్సరాల క్రితం మన సాంకేతిక సామర్థ్యాలు చాలా పరిమితంగా ఉన్నాయని అన్నారు. మన నాగరికత సంవత్సరాలుగా సాంకేతికంగా అభివృద్ధి చెందినట్లే, విశ్వంలోని ఇతర నాగరికతలు కూడా వివిధ



దశలలో ఉండవచ్చని వివరించడానికి ఆయన ఉదాహరణలు ఇచ్చారు. గ్రహాంతర నాగరికతలు, అభివృద్ధి, పురోగతి యొక్క వివిధ స్థాయిలలో ఉండవచ్చు.. విశ్వంలో వారి స్వంత దశలలో ఉనికిలో ఉండవచ్చని వారు నమ్ముతారన్నారు. అయితే.. ఇస్రో చీఫ్ ఏలియన్స్ ఉనికి గురించి మాట్లాడటం ఇదే మొదటిసారి కాదు. ఇంతకు ముందు కూడా గ్రహాంతరవాసులు భూమిని సందర్శించారని చెప్పారు.

# ఎంపీడీవో ఉద్యోగ విరమణకు అధికారిక విందు!

కడప: అన్నమయ్య జిల్లా చిట్వేలి ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఎన్.శివరామిరెడ్డి ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయనకు సన్మానం, విందు ఏర్పాటు చేయడం సాధారణంగా జరిగే తంతే. అయితే ఈ సందర్భంగా జారీ చేసిన అధికారిక ఉత్తర్వులు జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. దీపావళి రోజున సిబ్బందికి బలవంతంగా బాధ్యతలు అప్పగించారు. ఎంపీడీవో ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రత్యేక విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని. ఆ రోజు ఉదయం 10 నుంచి జరిగే కార్యక్రమానికి అందరూ హాజరుకావాలంటూ కార్యాలయ పరిపాలనాధికారి మోహన్ అధికారిక ముద్రతో ఉత్తర్వులు జారీ చేశారు. విందు భోజనాలు వడ్డించడానికి మండల కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయం, నరేగా సిబ్బంది హాజరై అప్పగించిన భోజన వడ్డింపు పనులు సక్రమంగా నిర్వర్తించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.విస్తరాకులు మొదలు.. కలర్ రైస్, మటన్, చికెన్, బోటీ, పెరుగు చెట్నీ, అన్నం, పప్పు, సాంబారు, రసం వడ్డింపు తదితర బాధ్యతలను ఎవరెవరు నిర్వర్తించాలో నిర్దేశిస్తూ 22 మంది పేర్లు, వారి హోదాను ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. క్లీనింగ్ పనుల్ని చిట్వేలి గ్రామ పంచాయతీ కార్యదర్శికి అప్పగించారు. ఇలా సిబ్బందికి విధులు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 400 మంది అధికారుల్ని ఆహ్వానించామని.. వారందరికీ ఘనంగా విందు ఏర్పాట్లు చేశామని మండల అధికారులు చెబుతున్నారు. ఇందుకయ్యే ఖర్చును సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు భరిస్తున్నారని, ఈ మేరకు విరాళాలు వసూలు చేసినట్లు జంకు లేకుండా చెబుతుండటం గమనార్హం.

# 'డెల్టా' ప్రమాదానికి 19 ఏళ్లు-200 ప్రాణాలను నీటిలో కలిపేసిన ట్రైన్ యాక్సిడెంట్



అమరావతి :కుటుంబ సభ్యులతో... బంధువులతో.. పిల్లా పాపలతో.. ఎంతో ఆనందంగా జరుపుకున్న దీపావళి.. నాలుగు రోజులు తిరగకుండానే వారి జీవితాల్లో కారుచీకట్లు నింపింది.అంతా ఉత్సాహంగా గడిపి.. తీయని జ్ఞాపకాలతో హైదరాబాద్ కు తిరుగు ముఖం పట్టిన వారు.. జీవితాంతం చేదు జ్ఞాపకాలతో బతకాల్సి వస్తుందని, తల్లిదండ్రులను కోల్పోయి పిల్లలు.. బిడ్డలను కోల్పోయి కన్నవాళ్లు.. అన్నను తమ్ముడు.. అక్కను చెల్లీ.. తోడబుట్టిన వారిని.. కట్టుకున్న వారిని.. కన్న వారిని.. ఇలా.. ఒకరినొకరిని విడదీసిన ' రేపల్లే – సికింద్రాబాద్ ' డెల్టా ఎక్స్ ప్రెస్ రైలు పమాదం ఏకంగా రెండు వందల మందిని పొట్టన పెట్టుకుంది.

**సరిగ్గా 19 ఏళ్ల కిందట**

2005 అక్టోబరు 29వ తేదీ రాత్రి రేపల్లె సికింద్రాబాద్ డెల్టా ఎక్స్ ప్రెస్ రైలు రేపల్లె రైల్వే స్టేషన్ నుంచి రాత్రి పదిన్నర గంటలకు సికింద్రాబాద్‌కు బయలు దేరింది. ఆ రోజు శనివారం రాత్రి . అంతకు ముందు మంగళవారమే దీపావళిని పండుగను జరుపుకున్నారు. రేపల్లె – సికింద్రాబాద్ (డెల్టా) ఎక్స్‌ప్రెస్ గుంటూరు జిల్లా రేపల్లె – సికింద్రాబాద్ జంక్షన్ మధ్య నడిచే ముఖ్యమైన రైలు. డెల్టా ఎక్స్‌ప్రెస్ 341 కిమీ దూరం నిత్యం ప్రయాణిస్తుంది. ఈ రైలు సగటున గంటకు 40కిమీ వేగంతో నడుపుతారు. రేపల్లె – సికింద్రాబాద్ (డెల్టా) ఎక్స్‌ప్రెస్‌కు మొత్తం 19 స్టాప్‌లు ఉన్నాయి. రాత్రి పదిన్నర గంటలకు బయలుదేరి రేపల్లె – పాలికోన – భట్టిప్రోలు – వేమూరు – చిన్నరావూరు తెనాలి జంక్షన్ – వేజండ్ల – గుంటూరు జంక్షన్ – సిరిపురం – పెదకూరపాడు – సత్తెనపల్లి – పిడుగురాళ్ల – నడికుడి జంక్షన్ – మిర్యాలగూడ – నల్గొండ – ఘట్కేసర్ – చర్లపల్లి – మౌలాలీ .. స్టేషన్ల మీదుగా సికింద్రబాద్‌కు చేరుకుంటుంది.

**మూడు రాష్ట్రాలను కుదిపేసిన భారీ వర్షాలు**

అంతకు ముందు నుంచే.. అంటే దాదాపు వారం రోజులుగా.. రాష్ట్ర (నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ) వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. అప్పటికే ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో వరదలు అల్లకల్లోలం సృష్టించాయి. మూడు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. భారీ ఆస్తి నష్టం జరిగింది. చాలా చోట్ల రోడ్డు మార్గాలు బంద్ అయ్యాయి. రైల్వే ట్రాకుల మీది నుంచి వరదలు పారుతున్నాయి. ఆ రాత్రి రేపల్లె – సికింద్రాబద్ డెల్టా ఎక్స్‌ప్రెస్ ఘట్కేసర్ స్టేషన్‌కు చేరుతుందనగా.. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని రామన్నపేట – వలిగొండ చిన్న స్టేషన్ల మధ్య ఉన్న గొల్లపల్లి గ్రామ సమీపంలో 2005 అక్టోబరు 29వ తేదీ రాత్రి డెల్టా రైల్ ఇంజన్, దాని వెనుకే ఉన్న ఏడు బోగీలు చీకటిలో మాయం అయ్యాయి. మిగిలిన పది బోగీల్లో కనీసం నాలుగు బోగీలు పక్కనే ఉన్న పొలాల్లో గాల్లోకి లేచాయి. హాహా కారాలు.. అరుపులు.. ఏం జరిగిందో తెలిసే లోపో గాఢ నిద్రలో ఉన్న వందకు పైగా ప్రాణాలు గాలిలో కలిశాయి. వందలాది మంది గాయాలతో మిగిలిపోయారు. కొన్ని వందల కుటుంబాల్లో.. డెల్టా ప్రమాదం నిప్పులు పోసింది..!

**దేశ చరిత్రలో భారీ ప్రమాదం**

భారతీయ రైల్వే చరిత్రలో అత్యంత భారీ ప్రమాదంగా నమోదైన వలిగొండ వద్ద జరిగిన సంఘటనలో సుమారు రెండు వందల మంది చనిపోయారు. అధికారికంగా లెక్క తేల్చింది మాత్రం 140. ఒక్కో పత్రిక.. ఒక్కో టీవీ ఛానల్ ఒక్కో రకంగా రిపోర్టు చేసినా.. వందలాది కుటుంబాల్లో విషాదం నింపిన ప్రమాదం అది. 2005, అక్టోబరు 29వ తేదీ తెల్లవారు జామున 4.30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అంతకు ఇరవై నిమిషాల ముందు ఇదే ట్రాక్ పై నుంచి నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణించిందని అప్పటి హోమ్ మంత్రి కె. జానారెడ్డి ప్రకటించారు. అంటే.. ఇరవై నిమిషాల వ్యవధిలో ట్రాక్ కొట్టుకు పోయింది... అంటే.. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చిందని తేల్చారు. ట్రాక్‌కు ఎగువ బాగాన ఉన్న నాలుగు చెరువులు పూర్తి స్థాయిలో నిండి గండి పడడంతో, రైల్ బ్రిడ్జ్.. ట్రాక్ కొట్టుకుపోయే స్థాయిలో వరద ముంచెత్తింది... ఈ ట్రాక్‌పై సికింద్రాబాద్ వైపు దూసుకు వచ్చిన డెల్టా నీటిలో పడిపోయింది.

**రంగంలోకి దిగిన త్రివిధ దళాలు**

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ప్రమాదంలో.. సహాయక చర్యలు చేపట్టేందుకు ఇండియన్ నేవీ, ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రంగంలోకి దిగాయి. వందలాది మందిని రక్షించాయి. నేవీ డైవర్స్ వరదలో కొట్టుకుపోయిన బోగీల్లో ఇంకా ఎవరైనా బతికి ఉన్నారేమోనని వెదుకులాడాయి. లగేజీపైన, బోగీల్లోని ఫ్యాన్లకు వేలాడుతూ ప్రాణాలతో మిగిలిన వారిని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ హెలీకాప్టర్ల ద్వారా రక్షించి తీసుకువచ్చారు... ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాల్లో ఒక్కొక్కరి ఉద్యోగం అని హామీలు ఇచ్చారు... అంతా ఆ సంఘటనను మరిచిపోయారు.. కానీ.. అయిన వాళ్లను పోగొట్టుకున్న వారికి మాత్రం అది కాళరాత్రిగా మిగిలిపోయింది. సరిగ్గా పంతొమ్మిదేళ్ల కిందట ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన ఈ సంఘటన గురించి ఆ ప్రాంతంలో ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటూనే ఉన్నారు.

# కొత్తగా నాలుగు వందేభారత్‌లు.. సికింద్రాబాద్ నుంచి మరొకటి.. ఏ రూట్‌లోనంటే.?

అమరావతి : మోదీ సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు రోజురోజుకూ జనాల్లో ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే దేశంలోని వివిధ నగరాల్లో సుమారు 66 వందేభారత్ రైళ్లు పట్టాలెక్కగా..వీటి ఆక్యుపెన్సీ రేషియో కూడా వంద శాతం ఉంటోంది. సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పోలిస్తే వీటి టికెట్ ధరలు అధికమే అయినప్పటికీ.. గమ్యస్థానానికి త్వరగా చేరేందుకు ప్రయాణీకులు వీటి వైపే మొగ్గు చూపడం విశేషం.ఇదిలా ఉంటే.. ప్రయాణీకుల ఆదరణ, రూట్ రద్దీ దృష్ట్యా వందేభారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు భారత రైల్వే ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే పూణే స్టేషన్ నుంచి మరో నాలుగు రైళ్లను వివిధ మార్గాల్లో పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ యోచిస్తోందట. అందులో ఒకటి మన సికింద్రాబాద్‌కు కూడా నడపనున్నారు.పూణే–సికింద్రాబాద్, పూణే–షెగావ్, పూణే–వడోదర, పూణే–బెళగావి రూట్ల మధ్య ఈ రైళ్లను నడపనున్నారు. అయితే ఈ రైళ్ల టైమింగ్స్, షెడ్యూల్, ఆగే స్టేషన్ల వంటి వివరాలు ఇంకా ఖరారు కావాల్సి ఉంది. ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో.. ఎలక్షన్స్ పూర్తి కాగానే వీటిని ప్రధానమంత్రి ప్రారంభించే అవకాశం ఉందట.ఇక ప్రస్తుతం పూణే–



కొల్హాపూర్ మధ్య ఓ వందే భారత్ రైలు నడుస్తోంది. అలాగే సోలాపూర్ నుంచి ముంబై మధ్య నడిచే మరో ఎక్స్‌ప్రెస్ రైలుకు పూణే స్టాప్ ఉంది. ఈ రెండింటితో పాటు ఆ నాలుగు వందేభారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకు రానున్నారట.అటు వందేభారత్ స్లీపర్ రైలు త్వరలోనే పట్టాలెక్కనుంది. ఈ రైలు ట్రయిల్ రన్ నవంబర్ 15 నుంచి రెండు నెలల పాటు సాగుతుందని సమాచారం. తొలి విడతలో సికింద్రాబాద్ నుంచి వందేభారత్ స్లీపర్ రైలు నడుపుతారని తెలుస్తోంది.


# ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం.. జోరుగా బుకింగ్స్..

అమరావతి : ఏపీ ప్రభుత్వం మరో ఎన్నికల హామీని నెరవేర్చేందుకు రెడీ అయింది. మహిళలకు దీపం పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి.నవంబర్ 1న ఏపీ సీఎం చంద్రబాబునాయుడు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇక ఫ్రీ గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. రోజు వారీ కంటే మూడు రెట్లు ఎక్కువ మంది ఆన్ లైన్‌లో బుక్ చేసుకుంటున్నారు. కొందరు గ్యాస్ కనెక్షన్ బుక్ తో పాటు తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకుని గ్యాస్ కంపెనీల దగ్గర బుకింగ్ చేసుకునేందుకు క్యూ కట్టారు.మొదట 833 రూపాయలు డబ్బులు చెల్లించి గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తే 48 గంటల్లోపు కస్టమర్ల ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుందని ప్రభుత్వం ప్రకటించింది. రేపు దీపావళి పండుగ రోజు నుంచి ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ చేయనున్నారు. ప్రతి 4 నెలలకు ఒకటి చొప్పున ఏడాదికి 3 సిలిండర్లు ఫ్రీగా ఏపీ సర్కార్ ఇవ్వనుంది. దీంతో.. ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్లకు బుకింగ్‌లు జోరుగా జరుగుతున్నాయి. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి గ్యాస్ కనెక్షన్‌తో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును ప్రాతిపదికగా నిర్ణయించారు. పథకంలో భాగంగా వినియోగదారులు తొలుత సిలిండర్ కోసం నగదు చెల్లించాల్సి ఉంటుంది. అయితే గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన రెండు రోజులలోపే వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో సబ్సిడీ మొత్తం జమచేస్తారు. డీబీటీ ద్వారా ప్రభుత్వం నిధులు జమ చేయనుంది. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుకు ఏడాదికి 2,684 కోట్లు ఖర్చవుతుందని అంచనా.అయితే, మొదటి సిలిండర్ పంపిణీ కోసం ఇంధన సంస్థల వద్ద సబ్సిడీ మొత్తాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో నిధుల విడుదలకు ఉత్తర్వులు ఇచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంలో భాగంగా డిసెంబరు నుంచి మార్చి నెలాఖరు వరకూ తొలి సిలిండర్ అందిస్తారు. ఆ తర్వాత ఏప్రిల్ నుంచి జులై వరకు రెండో సిలిండర్ తీసుకునే అవకాశం ఉంటుంది. ఇక మూడో ఉచిత సిలిండర్‌ను ఆగస్టు నుంచి నవంబరులోగా తీసుకునేందుకు అవకాశం ఉంది. రాష్ట్రంలోని 1.47 కోట్ల తెల్ల రేషన్ కార్డు దారులు ఉచిత గ్యాస్ సిలిండర్ తీసుకునేందుకు అర్హులు. అలాగే ఉచిత గ్యాస్ కోసం బుకింగ్ చేస్తే గ్రామాల్లో 48 గంటల్లో, పట్టణాల్లో 24 గంటల్లో సరఫరా చేస్తారు. పథకం అమల్లో ఏమైనా సమస్యలు ఉంటే 1967కు ఫోన్ చేసి, పరిష్కరించుకోవచ్చు.

# గోదావరి పుష్కరాల ముహూర్తం ఖరారు - ఈ సారి ప్రత్యేకత..!

అమరావతి :కోట్లాది మంది పవిత్రంగా భావించే గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. దేశ విదేశాల నుంచి గోదావరి పుష్కరాలకు తరలి రానున్నారు. దీంతో, ప్రభుత్వం..స్థానిక నేతలు - యంత్రాంగం అప్రమత్తం అయ్యారు.ముందస్తు కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. చేపట్టాల్సిన పనుల పైన నిర్ణయానికి వచ్చారు. ఈ సారి గోదావరి పుష్కరాల నిర్వహణ లో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. తాజాగా పుష్కరాల నిర్వహణ కోసం పలు నిర్ణయాలు తీసుకున్నారు.2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయించారు. ప్రతీ 12 ఏళ్లకు ఒకసారి జరిగే పుష్కరాల కోసం ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది. 2015 లో ఇదే గోదావరి పుష్కరాల ప్రారంభం వేళ చోటు చేసుకున్న ఘటనలు విషాదం మిగుల్చాయి. ఈ సారి పుష్కరాల కోసం 8 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. దీంతో గోదావరి జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో ప్రతిపాదలు అధికార యంత్రాంగం సిద్దం చేసింది. సుమారు రెండున్నరేళ్ల కంటే ఎక్కువ సమయం ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటి నుంచే రంగంలోకి దిగారు. పుష్కర ఏర్పాట్ల పైన కీలక కసరత్తు చేసారు.అఖండ గోదావరి పుష్కరాలు-2027 ముసాయిదా యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధమైంది. అందరూ ఒకే ఘాట్‌లో స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయొచ్చని ప్రచారం చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 17 ఘాట్లకు రోజుకు 75,11,616 మంది వస్తారని అంచనా వేశారు. మరో నాలుగు కొత్త ఘాట్లు అవసరమని భావిస్తున్నారు. యాత్రికుల బస ఏర్పాట్లపై చర్చించారు. రాజమహేంద్రవరం పరిధిలో గోదావరి ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించారు. కార్పొరేషన్ రోడ్ల అభివృద్ధికి రూ.456.5 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిల అభివృద్ధికి రూ.678.76 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. సిటీ బ్యూటిఫికేషన్, ఐకానిక్ టూరిజం సైట్ ప్రాజెక్టు కోసం రూ.75 కోట్లతో ప్రతిపాదించారు.ఈసారి గోదావరి పుష్కరాలకు జిల్లాను యూనిట్‌గా తీసుకుని శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని నిర్ణయించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేస్తామని మంత్రులు చెబుతున్నారు. గోదావరి పుష్కరాలు 2047కు విజనరీతో ముందుకు వెళ్లనున్నారు. దీనికి సంబంధించిన నిధులను సమీకరించుకుని, సమగ్ర అభివృద్ధి యాక్షన్ ప్లాన్ రూపొందించనున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో గోదావరి పుష్కరాల పైన ఉన్నత స్థాయి సమీక్ష జరగనుంది.

# ఏపీకి పొంచివున్న ముప్పు: బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



అమరావతి : బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దక్షిణ ఒడిసాతోపాటు ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాలకు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉంది.దీని ప్రభావంవల్ల ఏపీలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని అంచనా వేస్తోంది. ఈరోజు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ, అల్లూరి, మన్యం జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

**తమిళనాడు, పుదుచ్చేరి వద్ద తీరం దాటతాయి**


ఒడిసాలో ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఉత్తర కోస్తాలో నిన్న తేలికపాటి వానలు పడ్డాయి. రాబోయే 24 గంటల వ్యవధితో రాయలసీమ, కోస్తాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయిన తెలిపారు. డిసెంబరు నెలలో ఏర్పడబోతున్న తుపాన్లలో 70 శాతం తుపాన్లు తీవ్ర తుపాన్లుగా బలపడతాయంటున్నారు. డిసెంబరు నెలలో గరిష్ఠ సంఖ్యలో ఏర్పడే తుపాన్లు పుదుచ్చేరి, తమిళనాడు వద్దతీరాలు దాటుతాయంటున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**రాష్ట్రంలో నెలకొన్న విచిత్ర వాతావరణం**

ఉపరితల ఆవర్తనం ఇలా కొనసాగుతున్న తరుణంలో రాష్ట్రంలో విచిత్రకరమైన వాతావరణం నెలకొంది. కార్తీకమాసం దగ్గరపడుతున్నప్పటికీ ఉష్ణోగ్రతలు మాత్రం తగ్గడంలేదు. వేసవికాలంలో ఉండే ఎండల్లా ఇవి మండిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మంచు కురుస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మూడు నుంచి ఐదు డిగ్రీల చొప్పున పెరిగాయి. రాష్ట్రంలో అత్యధికంగా 37.6 డిగ్రీల ఉష్ణోగ్రత నెల్లూరు జిల్లా కావలిలో నమోదైంది. మరికొన్ని రోజులపాటు ఇవే ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని, తూర్పుగాలులు ప్రారంభమైన తర్వాత తగ్గుతాయని అధికారులు చెబుతున్నారు. వర్షాలు భారీ వర్షాలుగా మారే అవకాశం ఉంటే అన్నిరకాలుగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరేట్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.


# బస్సులో మద్యం ఎంత తీసుకెళ్లొచ్చు? తెలుగు రాష్ట్రాల్లో రూల్స్ ఏంటి?

అమరావతి : దేశంలో ఇప్పటికీ అనేక రాష్ట్రాలకు ప్రధాన ఆదాయ వనరుల్లో ముఖ్యమైనది లిక్కర్ నుంచే వస్తుంది. అందుకే ఇప్పటికీ చాలా రాష్ట్రాలు తమ ఆదాయాలకు అనుగుణంగా ఎక్సైజ్ పాలసీలను రూపొందించుకుంటుంటాయి.అందుకే పక్క రాష్ట్రాల నుంచి లిక్కర్ అక్రమంగా తరలించటం, బ్లాక్ మార్కెటింగ్ చేయటం వంటి వాటిని నిరోధిస్తుంటాయి. పోలీసుల కళ్లుగప్పి మద్యం బాటిళు తరలించేవారిపై గట్టి నిఘా పెడుతుంటాయి.ముఖ్యంగా గమనిస్తే దేశంలోని కొన్ని రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాల్లో పన్నులు తక్కువగా ఉండటం వల్ల అక్కడి తక్కువ రేట్లకే మద్యం లభిస్తుంటుంది. కొందరు అక్రమార్కులు అక్కడి నుంచి రవాణా చేసి ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ రేట్లకు అమ్ముకుంటుంటారు. ఇక్కడ టాక్సుల వల్ల తగ్గిన మార్జిన్ వారికి అధిక రాబడిని తెచ్చిపెడుతుంది. ఇది సదరు రాష్ట్ర ఆదాయానికి గండి కొడుతుంది కాబట్టి నేరంగా పరిగణించబడుతుంది. ఈ క్రమంలో సహజం అందిరికీ ఉండే అనుమానం బస్సులు, రైళ్లు లేదా ఇతర మార్గాల్లో ఎంత వరకు లిక్కర్ తీసుకెళ్లొచ్చు అన్నదే. బోర్డరు వద్ద అధికారులు సహజంగా చెక్ చేస్తుంటారు కాబట్టి బ్యాగ్గులో మద్యం బాటిళ్లను తీసుకెళ్లటం ఎంత వరకు అనుమతించబడుతుందనే అనుమానం సహజంగానే చాలా మందిలో ఉంటుంది.అయితే మద్యం విక్రయాలతో పాటు తాగటంపై ఎలాంటి నిషేధం లేని రాష్ట్రాలకు మాత్రమే బస్సులే వెళ్లేటప్పుడు పరిమిత స్థాయిలో లిక్కర్ తీసుకెళ్లటం అనుమతించబడుతుంది. ముందుగా దేశంలో మద్యం అమ్మకాలు నిషేధంలో ఉన్న రాష్ట్రాల జాబితాలో గుజరాత్, నాగాలాండ్, బీహార్, మిజోరాం ఉన్నాయి. ఇక లిక్కర్ చట్టప్రకారం అనుమతించబడే రాష్ట్రాల్లో ఒక మనిషి కేవలం 2 లీటర్లు మాత్రమే తనతో పాటు క్యారీ చేసేందుకు వీలు ఉంటుంది. ఈ పరిమితిని మించినప్పుడు



రూ.5000 జరిమానాతో పాటు కొన్ని సార్లు గరిష్ఠంగా 5 ఏళ్ల వరకు శిక్ష విధించబడుతుందని గుర్తుంచుకోవాలి. దీనికోసం బస్సు ఆపరేటర్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తప్పనిసరిగా సదరు లిక్కర్ బాటిళ్లకు సంబంధించిన బిల్లు కూడా క్యారీ చేయటం మంచిది.ప్రస్తుతం గణాంకాల ప్రకారం దేశంలో ఒక్కో వ్యక్తి సగటున 5.7 లీటర్ల మేర మద్యం తాగుతున్నట్లు తెలుస్తోంది. అధికంగా మద్యం తాగుతున్న ప్రాంతాల్లో అరుణాచల్‌ప్రదేశ్ తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పురుషులు మద్యం తాగేవారి సంఖ్య 52.6 శాతంగా ఉంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణలో 43.4 శాతం మంది పురుషులు మద్యం సేవిస్తున్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే కూటమి ప్రభుత్వం కొత్త లిక్కర్ పాలసీని ప్రవేశపెట్టింది. దీంతో గతంలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు బదులుగా ప్రైవేటు వ్యక్తులకు షాపులను లాటరీ విధానంలో అందించింది. అలాగే ఎన్నికల్లో మాటిచ్చినట్లుగానే క్వార్టర్ మద్యాన్ని రూ.99కే విక్రయాలను ప్రారంభించింది.

# విశాఖపట్నంకు శుభవార్త



అమరావతి : దీపావళి, ఛత్ పండగల సందర్భంగా ఉండే రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈనెల 29వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది.తూర్పు కోస్తా రైల్వే పరిధిలో విశాఖపట్నం నుంచి దానాపూర్ మధ్య ప్రత్యేక రైలును, విశాఖపట్నం-భువనేశ్వర్-విశాఖపట్నం మధ్య ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు.నవంబరు నాలుగోతేదీ ఉదయం 9.10 గంటలకు విశాఖ-దానాపూర్ 08520 ప్రత్యేక రైలు విశాఖలో బయలుదేరుతుంది. తర్వాత రోజు ఉదయం 11.00 గంటలకు దానాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నవంబరు 5వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు దానాపూర్ లో 08519 బయలుదేరి తర్వాత రోజు మధ్యాహ్నం 2.42 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలులో 3 థర్డ్ ఏసీ, 12 స్లీపర్, 5 జనరల్ సెకండ్ క్లాస్ సిట్టింగ్, 2 సెకండ్ క్లాస్ బోగీలు, దివ్యాంగుల బోగీ ఉంటుంది.అలాగే విశాఖపట్నం నుంచి భువనేశ్వర్ మధ్య తిరిగే రైలు అన్ రిజర్వుడు రైలు. నవంబరు 15వ తేదీ మధ్యాహ్నం 08535 ప్రతిరోజు రాత్రి 10.30 గంటలకు భువనేశ్వర్ లో బయలుదేరి తర్వాత రోజు ఉదయం 8.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. నవంబరు 15వ తేదీ నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు 08536 విశాఖపట్నంలో బయలుదేరి అదేరోజు రాత్రి 7.45 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. ఈ రైలు లో 10 జనరల్ సెకండ్ క్లాస్ సిట్టింగ్, దివ్యాంగులకు ఒకబోగీ, ఒక మోటార్ కార్ బోగీ ఉంటుంది.ఇవే కాకుండా దక్షిణ మధ్య రైల్వే కాచిగూడ - నిజాముద్దీన్, నాందేడ్ - - పానిపట్, నాందేడ్ - -పాట్నా, ఛాప్రా- -యశ్వంత్‌పూర్, చెన్నై - అంబాలా కంటోన్మెంట్ మార్గాల్లో ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. వీటికోసం గుంటూరు, విజయవాడ, తిరుపతి, కాచిగూడ, హైదరాబాద్, సికింద్రాబాద్ తదితర స్టేషన్లలో అదనపు సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచారు. పండగల సందర్భంగా రైళ్లల్లో జనరల్ బోగీల కోసం రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులకు కొన్ని స్టేషన్లలో క్యూ పద్ధతిని ఏర్పాటు చేశారు. వారిని క్యూలో ఉంచి బోగీలోకి పంపిస్తున్నారు.

# హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. త్వరలో సిటీ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులు..!

హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సిటీలో అదే జనాలు పెరుగుతోన్నారు. అదే స్థాయిలో వాహనాలు పెరుగుతోన్నాయి. ఇందులో 90 శాతానికి పైగా పెట్రోల్, డీజిల్ వాహనాలు ఉన్నాయి.దీంతో భాగ్యనగరంలో కాలుష్యం పెరుగుతోంది. ఇప్పుడిప్పుడు కొంత మంది ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య చాలా తక్కువగా ఉంది. భవిష్యత్ లో హైదరాబాద్ లో వాయు కాలుష్యం భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇదే జరిగితే నగరవాసులు తీవ్ర ఇబ్బందుల పడనున్నారు.ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో వాయి కాలుష్యం భారీగా పెరిగింది.

ఈ నేపథ్యంలోనే తెలంగాణ రోడ్ రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రెసెంట్ నగరంలో తిరుగుతున్న పాత డీజిల్ బస్సులన్నింటినీ దశల వారీగా నిలివేయాలని భావిస్తోన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో ఇప్పుడు 100 ఎలక్ట్రిక్ ?బస్సులు తిప్పుతున్నారు. డిసెంబర్ నాటికి సిటీలో మరో 500 బస్సులు తిప్పాలని యోచిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొద్ది రోజుల క్రితం ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# రైళ్లల్లో ప్రయాణికుల లగేజీపై కఠిన ఆంక్షలు

అమరావతి : దీపావళి పండగ సమీపించింది. గురువారం నాడు దేశవ్యాప్తంగా దీవాళీ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకోనున్నారు ప్రజలు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చుతూ సందడి చేయడానికి సిద్ధమౌతున్నారు.వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో మూడు రోజుల పాటు ఈ పండగను జరుపుకుంటుంటారు. ఛోటీ దీపావళి, మహాలక్ష్మి వ్రతం, గోవర్ధన పూజ, భాయ్ దూజ్ వంటి శుభ కార్యాలను నిర్వహిస్తుంటారు. తోడబుట్టిన వాళ్ల క్షేమాన్ని కోరుకుంటూ భాయ్ దూజ్‌ను జరుపుకొనే సంప్రదాయం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉంది.దీపావళి పండగకు తోడు వరుస సెలవులు రానుండటంతో నగరాలు ఖాళీ అవుతున్నాయి. తమ సొంతూళ్లకు ప్రయాణం కట్టారు ప్రజలు. ఫలితంగా ప్రయాణ ప్రాంగణాలు ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. భారీ తాకిడి నెలకొంది. ప్రత్యేకించి ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లే రైళ్లకు డిమాండ్ ఏర్పడింది.రైల్వే స్టేషన్లల్లో ప్రయాణికుల రద్దీని నివారించడానికి అధికారులు పలు చర్యలు తీసుకున్నారు. ప్లాట్ ఫామ్‌లపై అదనపు సిబ్బందిని మోహరింపజేశారు. రైలు ఎక్కేటప్పుడు తోపులాట, తొక్కిసలాట సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలను చేపట్టారు. క్యూ లో నిల్చొని రైలు ఎక్కేలా ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా రైల్వే అధికారులు ప్రయాణికులకు పలు సూచనలను జారీ చేశారు. రైళ్లల్లో ఎలాంటి బాణాసంచాలను తీసుకెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు. బాణాసంచా, వాటిని తయారు చేయడానికి వినియోగించే వస్తువులు, మందుగుండు సామాగ్రిని తరలించడం



మంచిది కాదని, వాటిని ప్రయాణికులు తమ వెంట తీసుకెళ్లకూడదని సూచించింది.ఇప్పుడు తాజాగా ప్రయాణికులు తమ వెంట తీసుకెళ్లే లగేజీపైనా ఆంక్షలను విధించారు రైల్వే అధికారులు. రైళ్లల్లో పరిమితికి మించిన లగేజీని తీసుకెళ్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు పశ్చిమ రైల్వే అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవలే బాంద్రా టెర్మినస్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాటను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రతి ప్రయాణీకుడు పరిమితంగానే లగేజీని పట్టుకెళ్లాల్సి ఉంటుందని ఆదేశించారు. స్కూటర్లు, సైకిళ్ల మీద ఎంత పరిమాణంలో లగేజీని తీసుకెళ్లగలరో..అంతే పరిమాణంలో రైలు ప్రయాణంలో పట్టుకెళ్లాలని సూచించారు. 100 X 100 లేదా 100 X 70 సెంటీ మీటర్ల కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న లగేజీని ఉచితంగా తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు.

# ధన్‌తెరాస్ నాడు బంగారం లాంటి వార్త



అమరావతి : దీపావళి పండగ సమీపించింది. గురువారం నాడు దేశవ్యాప్తంగా దీవాళీ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకోనున్నారు ప్రజలు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చుతూ సందడి చేయడానికి సిద్ధమౌతున్నారు.వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో మూడు రోజుల పాటు ఈ పండగను జరుపుకుంటుంటారు. ఛోటీ దీపావళి, మహాలక్ష్మి వ్రతం, గోవర్ధన పూజ, భాయ్ దూజ్ వంటి శుభ కార్యాలను నిర్వహిస్తుంటారు. తోడబుట్టిన వాళ్ల క్షేమాన్ని కోరుకుంటూ భాయ్ దూజ్‌ను జరుపుకొనే సంప్రదాయం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉంది.దీపావళి సమయంలో ధన్‌తేరాస్‌ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మహాలక్ష్మి, ధన్వంతరికి పూజలు చేస్తారు. దీపాలను వెలగించి ఆరాధిస్తారు. అదే రోజున బంగారం లేదా వెండి వస్తువులను కొనుగోలు చేయడానికి అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ధన్‌తెరాస్ నాడు బంగారాన్ని కొనడం అదృష్టానికి సంకేతమని విశ్వసిస్తారు.ఈ పరిణామాల మధ్య రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం లాంటి సమాచారం ఇచ్చింది. తమ వద్ద 855 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉన్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ చివరి నాటికి బంగారం నిల్వలు మొత్తంగా 854.72 మెట్రిక్ టన్నులకు చేరినట్లు తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.దేశీయంగా 510.46 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉండగా.. మిగిలిన 324.01 మెట్రిక్ టన్నులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద డిపాజిట్‌గా ఉన్నట్లు తెలిపింది. మరో 20.26 మెట్రిక్ టన్నుల డిపాజిట్లను లిక్విడిటీ, ఫైనాన్షియల్ సెక్యూరిటీల కోసం కేటాయించినట్లు ఆర్బీఐ వివరించింది.ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి ముగిసిన గత ఆర్థిక సంవత్సరం నాటికి 8.15 శాతం మేర బంగారం నిల్వలు ఉండగా.. సెప్టెంబర్ నాటికి ఈ సంఖ్య 9.32 శాతానికి పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం తరహా పరిస్థితులు నెలకొన్నప్పటికీ- తమ వద్ద బంగారం నిల్వలు భారీగా పెరిగినట్లు ఆర్బీఐ పేర్కొంది.

# భూపాలపల్లి జిల్లాలో మావోయిస్టు లేఖ కలకలం..!

న్యూఢిల్లీ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మావోయిస్టు లేఖ కలకలం సృష్టిస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పేరుతో మోసం చేసిన రాజకీయ నాయకులారా ఖబర్దార్ అంటు భారత కమ్యూనిస్టు పార్టీ ,తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ వైరల్ అవుతుంది.దళితబంధు పేరిట అమాయక ప్రజల వద్ద నుంచి లక్షల రూపాయలు వసూలు చేసిన మాజీ ప్రజాప్రతినిధులు తిరిగి డబ్బులు ఇవ్వాలని లేనిపక్షంలో ప్రజల చేతుల్లో శిక్ష తప్పదని మావోయిస్టుపార్టీ అధికార పార్టీ ప్రతినిధి జగన్ పేరిట లేఖ కలకలం రేపుతుంది. లేఖలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన మండల, జిల్లాస్థాయి మాజీ ప్రజాప్రతినిధుల పేర్లు ఉండడంతో పోలీసులు ఆరా తీస్తున్నారు. మహాముత్తారంలో రాజిరెడ్డి, రాము, కిష్టయ్య, సడువలి, ఆర్.సడువలి, దుర్గయ్య, కాటారంలో జనార్దన్, రాకేష్, రాజు, మహదేవపూర్లో శ్రీనివాసరావు, బాపు, పలిమెలలో తిరుపతి, మల్హార్



లో రాఘవ, శ్రీనివాసరావు, భూపాలపల్లిలో హరిబాబు ప్రజల వద్ద తీసుకున్న లక్షల రూపాయలు తిరిగి ఇవ్వకపోతే శిక్ష తప్పదని లేఖలో హెచ్చ రించారు. దీంతో వారు భయాందోళనకు గురవుతున్నారు.ఈ లేఖ నిజమా.. నకి లీనా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు

# దీపావళి వేడుకలకు హాజరుకానన్న కెనడా ప్రతిపక్ష నేత: జాతివివక్షే అన్న నిర్వాహకులు



న్యూఢిల్లీ : భారత్-కెనడా సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో అక్కడి ప్రతిపక్షం కూడా దూరం జరుగుతోంది. ది ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా కెనడా (ఓఎఫ్ఐసీ) పార్లమెంట్ హాల్‌లో నిర్వహించతలపెట్టిన దీపావళి వేడుకలకు హాజరుకానని ప్రతిపక్ష నేత పియర్రె పొయిలీవ్రే వెల్లడించారు.ఈ నిర్ణయానికి గల కారణాలను ఆయన వెల్లడించలేదు. అక్టోబర్ 30న జరగాల్సిన ఈ వేడుకలకు కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ టాడ్ డోహెర్టీ ఆతిథ్యం ఇవ్వనున్నారు.ప్రతిపక్షనేత పియర్రీ నిర్ణయంతో తాము నిరాశ చెందినట్లు ఓఎఫ్ఐసీ అధ్యక్షుడు శివ్ భాస్కర్ లేఖ రాశారు. తమ వేడుకలకు గతంలో హాజరైన నేతలు హఠాత్తుగా దూరమవుతున్నారన్నారు. తమను ఒంటరి చేసినట్లు భావిస్తున్నామన్నారు. పియర్రీ చర్య వివక్ష పూరితంగా ఉందని పేర్కొన్నారు. ఆయన క్షమాపణలు చెప్పాలని కోరారు. న్యూదిల్లీతో ఎటువంటి సంబంధాలు లేని భారతీయ మూలాలున్న కెనడా వాసులతో అన్యాయంగా ప్రవర్తిస్తున్నారన్నారు."ఇదేదో దీపావళినో, మరేదో కార్యక్రమం రద్దు గురించి కాదు. రాజకీయ నాయకులు హాజరవుతామని ఎగవేసిన అంశం అంతకంటే కాదు. సమస్య అంతర్గతంగా లోతుగా ఉంది. కెనడాలో జాతి అహంకారం, వివక్ష బలంగా ఉన్నాయి. దేశంలో ఇప్పటికీ ఉన్న పక్షపాత వైఖరి తాజా నిర్ణయంతో బహిర్గతమైంది" అని భాస్కర్ లేఖలో పేర్కొన్నారు.

# తిరుపతిలో హోటళ్లకు మళ్లీ బాంబు బెదిరింపులు



అమరావతి : తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు ఆగడం లేదు. ఈరోజు కూడా ఎనిమిది హోటళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఐఎస్ఐ నుంచి ఈ బెదిరింపులు రావడంతో తిరుపతి పోలీసులు అప్రమత్తమయ్యారు. హొటళ్లలో బాంబు తనిఖీలను పోలీసులు చేపట్టారు. ఎనిమిది హొటల్స్ లోనూ తనిఖీలు చేసిన తర్వాత అవి ఉత్తుత్తి బాంబు బెదిరింపులేనని చివరకు తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

గత కొద్ది రోజులుగా...తిరుపతిలో గత కొద్ది రోజులుగా హొటళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వస్తున్నాయి. ఐఎస్ఐ తీవ్రవాద సంస్థ నుంచి ఈ బెదిరింపులు వస్తున్నాయని పోలీసులు తెలిపారు. భక్తులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తిరుమలకు వెళ్లే భక్తులను బెదిరించడానికే ఇలాంటి బెదిరింపు మెయిల్స్ వస్తున్నాయని తెలిపారు.

# పాకిస్తాన్ ఏం చేయలేదు.. ఉగ్రవాద దాడులపై ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఉగ్రవాదుల దాడులు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఈ దాడులపై స్పందించిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా పాకిస్థాన్‌ను తీవ్రంగా టార్గెట్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ తన ప్రణాళికలను ఎప్పటికీ విజయవంతం చేయలేదని అబ్దుల్లా అన్నారు. ఈ ప్రాంతాన్ని పాకిస్థాన్‌లో విలీనం చేయాలని కోరుకునే వారు ఎప్పటికీ విజయం సాధించలేరు. భారతదేశం బలం దాని భిన్నత్వం, ఏకత్వంలో ఉంది. పరస్పర సౌభ్రాతృత్వాన్ని బలోపేతం చేసి, ద్వేషాన్ని తొలగించాలని ఫరూక్ అన్నారు. తద్వారా దేశంలో శాంతి, పురోగతి, అభివృద్ధి వాతావరణం ఉంటుంది. జర్నలిస్టులతో మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం నుండి ప్రజలు పెద్ద మార్పులను ఆశిస్తున్నారని, రాబోయే సంవత్సరాల్లో జమ్మూ కాశ్మీర్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను తాకుతుందని ఆశిస్తున్నట్లు ఫరూక్ అన్నారు. వేర్పాటువాదులను లక్ష్యంగా చేసుకుని, పాకిస్థాన్‌లో చేరాలని ఆలోచిస్తున్న వారు ఎప్పటికీ విజయం సాధించలేరని, జమ్మూ కాశ్మీర్ భారతదేశానికి కిరీటమని, ఎప్పటికీ అలాగే ఉంటుందని అన్నారు. ఇక్కడ పాకిస్థాన్ ఎప్పటికీ విజయం సాధించదు.

**మత ద్వేషం మన ఐక్యతకు ముప్పు**

దేశంలో పెరుగుతున్న మత విద్వేషాన్ని ఐక్యతకు ముప్పుగా అభివర్ణించిన అబ్దుల్లా, దానిని అంతం చేయడం చాలా ముఖ్యమని, మన భాష, మతం, సంస్కృతి ఏదైనా సరే మన దేశంలోని వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, మనం భారతీయులమని అన్నారు. అబ్దుల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. మనం ఐక్యంగా ఉండాలని, లేకుంటే భారతదేశ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని అన్నారు. రఘునాథ్ మార్కెట్ గురించి ప్రస్తావిస్తూ.. లెఫ్టినెంట్ గవర్నర్ 2022లో దర్బార్ మూవ్ సంప్రదాయాన్ని నిలిపివేసిన తర్వాత ఈ మార్కెట్ పాత శోభను కోల్పోతోందని అబ్దుల్లా అన్నారు. మహారాజులు ప్రారంభించిన ఈ సంప్రదాయం ప్రకారం.. ప్రభుత్వం



ఆరు నెలలు శ్రీనగర్‌లో, ఆరు నెలలు జమ్మూలో పనిచేసేది. రఘునాథ్ బజార్‌కు మళ్లీ పాత మెరుపు రావాలి. సోదరభావాన్ని బలోపేతం చేయడం, రెండు ప్రాంతాలను మరింత దగ్గర చేయాలనే లక్ష్యంతో ఈ సంప్రదాయాన్ని ప్రారంభించామని, దానిని పునరుద్ధరించాలని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్ పురోగతికి నేషనల్ కాన్ఫరెన్స్ కట్టుబడి ఉందని, రోడ్ల పరిస్థితిని మెరుగుపరచాలని.. స్మార్ట్ సిటీలలో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అబ్దుల్లా అన్నారు. ఈ ప్రభుత్వం నుండి ప్రతి ఒక్కరికి అంచనాలు ఉన్నాయి. అలాగే జమ్మూ కాశ్మీర్ అభివృద్ధి చెందాలని, నిరుద్యోగం అంతం కావాలని, యువతకు ఉపాధి లభించాలని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని నేను కూడా కోరుకుంటున్నాను. రాష్ట్ర హొదాను పునరుద్ధరించాలనే డిమాండ్‌పై ఆయన మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హొదాను పునరుద్ధరించిన తర్వాత, స్థానిక అధికారులను ఉన్నత పదవుల్లో నియమిస్తారు. గత 75 ఏళ్లలో స్థానిక అధికారులు రాష్ట్రాన్ని పరిపాలించి దేశంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా తీర్చిదిద్దారని, అయితే గత ఐదేళ్లలో మనం దిగజారిపోయామని, మళ్లీ కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని అన్నారు.

# పన్నూ కేసు వేళ భారత దౌత్యవేత్తలను బహిష్కరిస్తారా? అమెరికా స్పందన ఇదే..!



న్యూఢిల్లీ : సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర జరిగిందన్న ఆరోపణలపై అమెరికా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసు నేపథ్యంలో భారత దౌత్యవేత్తలను బహిష్కరించాలని అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు కథనాలు వెలువడ్డాయి. దీంతో ఈ వార్తలపై అమెరికా విదేశాంగశాఖ స్పందించింది. తమ వద్ద అలాంటి సమాచారం ఏదీ లేదని కొట్టిపారేసింది. దీనిపై అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మీడియాతో మాట్లాడారు. "భారత దౌత్యవేత్తలను బహిష్కరిస్తున్నట్లు వస్తున్న నివేదికల గురించి నాకు తెలియదు. బహిష్కరణ గురించి మాకు ఎలాంటి సమాచారం లేదు" అని వెల్లడించారు. ఈ సందర్భంగా పన్నూ హత్యకు కుట్ర కేసులో భారత ప్రభుత్వ మాజీ అధికారి వికాస్ యాదవ్‌పై అభియోగాలు నమోదవ్వడంపైనా మిల్లర్ స్పందించారు. వికాస్ యాదవ్‌ను భారత్ అప్పగించే అవకాశాలున్నాయా? అని విలేకరులు అడగ్గా.. "ఈ అంశం న్యాయశాఖ పరిధిలో ఉంటుంది. ఈ కేసు గురించి ఇప్పటికే భారత ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాం. దర్యాప్తు పురోగతిని న్యూదిల్లీకి ఎప్పటికప్పుడు వివరిస్తున్నాం. ఈ కుట్రకు కచ్చితమైన బాధ్యులను గుర్తించి భారత్ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం" అని సమాధానమిచ్చారు. ఇటీవల ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్య కేసు నేపథ్యంలో భారత్, కెనడా మధ్య విభేదాలు తారస్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కెనడాలోని భారత దౌత్యవేత్తలను వెనక్కి రప్పించిన భారత్.. మన దేశంలోని ఒట్టావా దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది. దీనికి ప్రతిగా ఆ దేశం సైతం కెనడాలో ఉన్న ఆరుగురు భారత రాయబారులను బహిష్కరించింది. ఈ పరిణామాల వేళ తాజాగా అమెరికా కూడా పన్నూ కేసు విషయంలో ఇదేవిధమైన నిర్ణయం తీసుకోవాలని యోచిస్తున్నట్లు వార్తలు రావడం చర్చనీయాంశమైంది. గత ఏడాది నవంబరులో న్యూయార్క్‌లోని ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూను హతమర్చడానికి చేసిన ప్రయత్నాలను తాము భగ్నం చేసినట్లు అమెరికా ప్రకటించింది. ఈక్రమంలోనే అక్కడి కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లు జారీ చేసింది. వాటిల్లో భారత ప్రభుత్వంతో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, మాజీ రా చీఫ్ సుమంత్ గోయల్, రా ఏజెంట్ వికాస్ యాదవ్, భారతీయ వ్యాపారవేత్త నిఖిల్ గుప్తా పేర్లు ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే వికాస్ యాదవ్, నిఖిల్ గుప్తాపై అభియోగాలు కూడా నమోదయ్యాయి.

**భారత్-చైనా ఒప్పందం మంచిదే: అమెరికా**

ఇదిలాఉండగా.. భారత్-చైనా సరిహద్దు వెంబడి బలగాల ఉపసంహరణకు ఇరుదేశాల మధ్య ఇటీవల కుదిరిన ఒప్పందం గురించి కూడా అమెరికా స్పందించింది. ఉద్రిక్తతలు తగ్గడం మంచిదేనని, ఆ ఒప్పందాన్ని స్వాగతిస్తున్నట్లు మిల్లర్ తెలిపారు. ఇందులో అమెరికా ఎలాంటి పాత్ర పోషించలేదని వెల్లడించారు.

# ఖలిస్తానీల హత్యలు.. హోంమంత్రి అమిత్‌షాపై కెనడా సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ : భారత్‌పై మరోసారి కెనడా విషం కక్కింది. కెనడాలో జరిగిన సిక్కు ఉగ్రవాదుల హత్యలతో భారత హోంశాఖ మంత్రి అమిత్‌షాకు సంబంధం ఉందని కెనడా డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్ మారిసన్ సంచలన ఆరోపణ చేశారు. అమెరికా మీడియా సంస్థ 'వాషింగ్టన్ పోస్ట్'కు దీనిపై సమాచారం ఇచ్చి, కథనం రాయించింది తానేనని ఆయన వెల్లడించారు. ఈమేరకు వివరాలతో రాయిటర్స్ ఒక సంచలన కథనాన్ని ప్రచురించింది. అయిత్తే కెనడా సర్కారు చేస్తున్న ఈ ఆరోపణలను భారత్ మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కెనడాలో ఖలిస్తానీ ఉగ్రమూకల హత్యల వెనుక తమ పాత్ర లేదని తేల్చి చెబుతోంది.

**కెనడా పార్లమెంటులో..**

కెనడా పార్లమెంటులో కూడా డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్ మారిసన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. కెనడాలో ఖలిస్తానీలను మట్టుబెట్టాలని భారత ఏజెంట్లకు ఢిల్లీలోని అధికార వర్గాల నుంచే ఆదేశాలు అందాయని ఆయన పార్లమెంటులో చెప్పారని సమాచారం. భారత్‌లోని అధికార వర్గాల నుంచి కెనడాలోని భారత ఏజెంట్లకు ఆదేశాలు అందాయనే దానిపై కెనడా భద్రతా సంస్థలు ఆధారాలను కూడగట్టాయని ఇటీవలే 'వాషింగ్టన్ పోస్ట్' ఒక కథనంలో ప్రస్తావించింది. ఆ ఆదేశాలు ఇచ్చింది మరెవరో కాదు..



భారత హోం మంత్రి అమిత్‌షానే అని తాజాగా కెనడా డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్ మారిసన్ బహిరంగంగా ప్రకటించడం గమనార్హం.

**భారత్‌పై అక్కసుతోనే..**

భారత్‌పై అక్కసుతోనే ఈవిధంగా కెనడా ఆరోపణలు చేస్తోందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. కెనడాలో శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమైన అక్కడి ప్రభుత్వం.. భారత్‌పై నిందలు మోపుతోందనే టాక్ వినిపిస్తోంది.

# కృత్రిమ గర్భాల సాగు.. సంయోగం నుంచి జననం వరకు ప్రోగ్రామింగే!

హైదరాబాద్ : బ్రాయిలర్ కోళ్లను ఫారాల్లో పెంచినట్టు.. పుట్టబోయే బిడ్డలను కూడా అత్యాధునిక ఫారాల్లాంటి పెట్టెల్లో ఉంచి పెంచితే ఎలాగుంటుంది? అండం-శుక్రకణం సంయోగం నుంచి బిడ్డ జననం వరకు మొత్తం ప్రోగ్రామింగ్‌పై ఆధారపడి నచ్చిన ఫీచర్లతో బిడ్డను కంటే ఎలాగుంటుంది?? ఈ ఊహలను నిజం చేసే రోజులు దగ్గరలో ఉన్నాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. బర్తింగ్ పాడ్స్‌ను ఉపయోగించి సింథటిక్ వూంబ్ లేదా ఆర్టిఫిషియల్ వూంబ్ (కత్రిమ గర్భం) ద్వారా ఇది సాధ్యమేనంటున్నారు.

**ఏమిటీ 'కత్రిమ గర్భం'?**


మహిళ గర్భంతో సంబంధం లేకుండా కత్రిమ ఉమ్మనీళ్లు, బొడ్డుతాడును పోలిన నిర్మాణంతో రూపొందించిన గాజు సంచీలా (అండాకార పారదర్శక గాజు పెట్టె (బర్తింగ్ పాడ్)) కనిపించేదే 'కత్రిమ గర్భం'. తల్లి గర్భంలో పిండానికి అందే అన్ని రకాల పోషకాలను, ఆక్సిజన్‌ను ప్రోగ్రామింగ్ సాయంతో కృత్రిమ గర్భంలోని పిండానికి సమపాళ్లలో అందిస్తారు. బిడ్డలో గుండె, మెదడు, ఇతర అవయవాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిన తర్వాత ఎలక్ట్రోడ్లనే బటన్ సాయంతో బయటకు తీసుకొస్తారు. 2017లో అమెరికాలోని ఫిలడెల్ఫియా పరిశోధకులు 'బయోబ్యాగ్' పేరిట కత్రిమ గర్భం ప్రొటోటైప్‌ను అభివృద్ధి చేశారు. కోడింగ్ దశలో ఇది విజయవంతంగా పనిచేసింది.

**కండ్లకు కట్టిన వీడియో**

ప్రముఖ ఫిల్మ్ డైరెక్టర్, బయోటెక్నాలజిస్టు హాషీం అల్-ఘైలీ సింథటిక్ వూంబ్‌కు సంబంధించిన వీడియోను తయారు చేశారు. దీని ప్రకారం.. పిండాన్ని బర్తింగ్ పాడ్‌లో పెంచుతారు. అందుకోసం ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ పద్ధతిని ఉపయోగిస్తారు. దాదాపు 75 ల్యాబ్‌లలో 400 చొప్పున పెట్టెలు ఉంటాయి. ఏటా 30 వేలమంది పిల్లలను పుట్టించడమే లక్ష్యంగా ఈ ల్యాబ్‌లు పనిచేస్తాయి. ఈ పెట్టెలకు ఏఐ ఆధారిత సెన్సర్లు ఉంటాయి. వాటి సాయంతో పెట్టెలోని శిశువు గుండెకొట్టుకొనే వేగం, ఉష్ణోగ్రత, ఆక్సిజన్ స్థాయిలను తెలుసుకోవచ్చు. ఇందులో అమర్చిన కెమెరా సాయంతో గర్భంలోని జన్యుపరమైన సమస్యలు తెలుసుకొని నియంత్రించవచ్చు. ఎప్పటికప్పుడు గర్భం పెరుగుదలను చూడొచ్చు. తల్లిదండ్రులు బిడ్డ పెరుగుదలను చూసేలా యాప్ ద్వారా అనుసంధానిస్తారు. బిడ్డను బయటకు తీయాలంటే ఆ బర్తింగ్ పాడ్‌పై ఉండే బటన్ నొక్కి చేతిలోకి తీసుకోవటమే. ఈ వీడియోను 'ఎక్టోలైఫ్ ఆర్టిఫిషియల్ వూంబ్ ఫెసిలిటీ' కోసం హాషీం రూపొందించారు.

**వాళ్లు ఇంతకుముందే తయారుచేశారు**

నెలలు నిండని, అవయవాలు అభివృద్ధి చెందకుండా ముందుగా



పుట్టిన పిల్లల కోసం వెస్టర్న్ ఆస్ట్రేలియా యూనివర్సిటీ పరిశోధకులు ఓ కత్రిమ గర్భాన్ని ఇదివరకే సృష్టించారు. ముఖ్యంగా 28 వారాలు నిండని పిల్లల కోసం దీన్ని తీసుకొచ్చారు. ఇది సత్ఫలితాలనిచ్చింది. ఇక, సింథటిక్ వూంబ్ టెక్నిక్‌కు సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ కుబేరులైన ముగ్గురు వ్యాపార దిగ్గజాలు టెస్లా సీఈవో ఎలాన్ మస్క్, ఈ-కామర్స్ సంస్థ గుమ్‌రోడ్ వ్యవస్థాపకుడు సాహిల్ లావింగియా, క్రిప్టో కరెన్సీ కంపెనీ ఎథేరియమ్ వ్యవస్థాపకుడు విటాలిక్ బ్యూటరిన్ ఆసక్తి కనబరుస్తుండటం గమనార్హం.


**ఎందుకు అవసరం?**

జననాల్లో అనూహ్య పెరుగుదల నమోదైతే ఆహార సంక్షోభం, వనరుల విధ్వంసం జరుగుతుంది. జననాల రేటులో తగ్గుదల నమోదైతే పనిచేసే యువతరం తగ్గిపోయి.. వృద్ధుల శాతం పెరిగిపోతుంది. ఫలితంగా ప్రపంచదేశాలు ఆర్థిక సంక్షోభాన్ని చవిచూస్తాయి. దీనికి చెక్ పెట్టే ప్రత్యామ్నాయమే సింథటిక్ వూంబ్. సంతానం ఎప్పుడు కావాలో, పిల్లల్ని ఎప్పుడు కనాలో, ఎందరిని కనాలో ప్రోగ్రామింగ్ ద్వారా టైమ్‌ను ఫిక్స్ చేసుకొనే వెసులుబాటు ఈ కృత్రిమ గర్భంలో ఉంటుంది.

**జన్యుపరమైన సమస్యలకు చెక్**

బర్తింగ్ పాడ్‌లో పెరుగుతున్న పిండం ఏదైనా జన్యుపరమైన సమస్యలను ఎదుర్కొన్నట్టు అనిపించినా, లేదా బిడ్డ రంగు, ముఖం, ముక్కు ఇలా బిడ్డ ఫీచర్లు మనకు నచ్చినట్టు కావాలనుకొన్నా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సెన్సర్ల సాయంతో ప్రత్యేక ప్రోగ్రామింగ్ కోడ్ ద్వారా మార్పులు చేర్పులు చేసే అవకాశం ఉంటుంది. తద్వారా అవయవ లోపంతో బిడ్డ పుట్టే ప్రమాదం అనేది ఉండదు. కాగా పూర్తిస్థాయి 'కత్రిమ గర్భాన్ని' తయారు చేయాలంటే మరో పదేండ్లు పట్టొచ్చని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# కోపంతో ఊగిపోతున్న రష్యా.. అణు దాడి ట్రయల్స్ ప్రారంభం



న్యూఢిల్లీ : రష్యా-ఉక్రెయిన్ ల మధ్య రెండేళ్లుగా యుద్ధం నడుస్తోంది. ఉక్రెయిన్‌ను నాశనం చేసి తీరుతామని రష్యా మొండిగా ఉంది. అయితే ఉక్రెయిన్ కూడా రష్యా ముందు లొంగిపోవడానికి సిద్ధంగా లేదు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన అణు దళాలను ప్రత్యేక కసరత్తులను ప్రారంభించాలని ఆదేశించడంతో ఇప్పుడు ఈ యుద్ధం అత్యంత కీలక దశలోకి ప్రవేశించింది. పుతిన్ ఇలా సైనిక విన్యాసాలు ప్రారంభించడం రెండు వారాల్లో ఇది రెండోసారి. పెరుగుతున్న ఈ ఉద్రిక్తతను ఎలా ఎదుర్కోవాలో పాశ్చాత్య నేతృత్వంలోని నాటో కూటమికి ఇంకా తెలియదు. రష్యాలోని లోతైన లక్ష్యాలను ఛేదించగల సుదూర శ్రేణి క్రూయిజ్ క్షిపణులను ఉక్రెయిన్‌కు అందించాలని యుఎస్‌తో సహా పాశ్చాత్య దేశాలు ప్లాన్ చేయడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. పాశ్చాత్య మద్దతుతో ఉక్రెయిన్ అలాంటి చర్య తీసుకుంటే, తనను తాను రక్షించుకోవడానికి అణ్వాయుధాలను ఉపయోగించడాన్ని పరిశీలిస్తుందని రష్యా పశ్చిమ దేశాలను స్పష్టంగా హెచ్చరించింది. క్రెమ్లిన్ తన అణు విధానాన్ని అప్ డేట్ చేసి.. పుతిన్ ఆమోదంతో ఈ విధానాన్ని అణుయేతర దేశాలపై కూడా వర్తింపజేయవచ్చని స్పష్టం చేసింది. న్యూక్లియర్ డ్రిల్స్‌ను ప్రారంభించిన పుతిన్, "బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణుల అవసరమైన వినియోగంతో సహా అణ్వాయుధాల వినియోగాన్ని నియంత్రించడానికి మేము అధికారుల చర్యలను ప్రాక్టీస్ చేస్తాము. అణ్వాయుధాలను అత్యంత అసాధారణమైన పరిస్థితులలో మాత్రమే ఉపయోగిస్తామని, అయితే వాటిని ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మేము కొత్త ఆయుధ పోటీలో పాల్గొనాలని కోరుకోవడం లేదు. కానీ మేము మా అణు దళాలను సహేతుకమైన స్థాయిలో నిర్వహిస్తాము" అని పుతిన్ కూడా స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లో పోరాడేందుకు ఉత్తర కొరియా రష్యా సైన్యాన్ని పంపడంతోపాటు రష్యాపై నాటో తీవ్ర ఆరోపణలు చేసింది. ఉత్తర కొరియా కనీసం 10,000 మంది సైనికులను రష్యాకు పంపిందని పెంటగాన్ చెప్పగా.. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఆ సంఖ్య 12,000 వరకు ఉంటుందని పేర్కొన్నారు. తమ దేశ రక్షణ అంశంపై పుతిన్ స్పష్టం చేస్తూ, ఇది రష్యా అంతర్గత విషయం మాత్రమేనని అన్నారు. ఉక్రెయిన్ నాటోలో చేరాలని నిర్ణయించుకుంటే, రష్యా కూడా దాని భద్రతకు అవసరమైనది చేస్తుందని ఆయన అన్నారు. ప్రపంచంలోని మొత్తం అణ్వాయుధాలలో 88శాతం రష్యా, యుఎస్ నియంత్రణలో ఉన్నాయి. రష్యా, నాటో మధ్య ప్రత్యక్ష వివాదం ఏర్పడితే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని పుతిన్, అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ గతంలోనే హెచ్చరించారు.

# ఏపీలో భారీగా ఉద్యోగాల భర్తీ.. నిరుద్యోగులు త్వరపడండి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలు గడిచింది. ఈ నేపథ్యంలో హామీల అమలుపై చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా దీపావళి నుంచి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈమేరకు ఇప్పటికే బుకింగ్ ప్రారంభించింది. ఇక మరో కీలక హామీ ఉద్యోగాల భర్తీ. దీనితో యువతలో నెలకొన్న నైరాశ్యాన్ని తొలగించవచ్చన్న భావనలో ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో మెగా డీఎస్సీతోపాటు, ఇతర శాఖల్లో ఉన్న ఉద్యోగాల భర్తీకి కసరత్తు చేపట్టింది. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మెగా డీఎస్సీ-2024పై తొలి సంతకం చేశారు. ఈ క్రమంలో టెట్ నిర్వహించింది. ఫలితాలు రెండు మూడు రోజుల్లో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నవంబర్ 6న నోటిఫికేషన్ ఇచ్చేలా కసర్తు చేస్తోంది. ఉపాధ్యాయ ఉద్యోగార్ధులకు ఇది గుడ్ న్యూస్‌గా చెప్పవచ్చు.

**నవంబర్ 2న టెట్ ఫలితాలు..**

డీఎస్సీకి టెట్ క్వాలిఫై కావాలి. ఈ నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన టెట్ ఫలితాలను నవంబర్ 2న విడుదల చేయాలని విద్యాశాక నిర్ణయించింది. టెట్ ఫలితాలు విడుదల చేసిన మరుసటిరోజే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని మొదట ప్రభుత్వం భావించింది. అయితే 3వ తేదీ ఆదివారం క ఆవడంతో 6వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈమేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నోటిఫికేషన్ ద్వారా 16,347 టీచర్




పోస్టులు భర్తీ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో రోస్టర్ వివరాలు సేకరిస్తోంది. నోటిఫికేషన్ జారీ చేసిన మూడు నుంచి నాలుగు నెలల్లో నియామకాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**వచ్చే విద్యా సంవత్సరం నాటికి..**

తాజా నోటిఫికేషన్ ద్వారా భర్తీ అయ్యే ఉపాధ్యాయులకు వేసవిలో పోస్టింగ్ ఇచ్చి.. వచ్చే విద్యా సంవత్సరం నాటికి విధుల్లో జాయిన్ అయ్యేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త టీచర్లు వస్తే ప్రాథమిక పాఠశాలల్లో ఏకోపాధ్యాయ స్కూళ్ల ఇబ్బందులు పరిష్కారం అవుతాయి. ఏపీలో దాదాపు 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. టీచర్ సెలవు పెడితే బడి మూసేయాల్సిన పరిస్థితి. ఈ నపథ్యంలో రెండో టీచర్‌ను నియమించే అవకాశం ఉంది.

**పోస్టుల వివరాలు..**

తాజాగా ఇచ్చే డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు ఉన్నాయి.

# Petrol-Diesel Price Slash This Diwali: Central Government Announces Major Cut in Fuel Prices

In a festive announcement this Diwali, the central government has shared good news for fuel consumers: petrol and diesel prices are set to decrease across the country.According to Petroleum Minister Hardeep Singh Puri, petrol will be reduced by ?5 per liter and diesel by ?2 per liter. This price reduction comes after months without a change and is aimed at easing the burden on consumers.Earlier in March, the government had decreased fuel prices by ?2, but there had been no further cuts since then. In his Diwali message on social media, Puri stated that oil-producing companies have agreed to increase dealer commissions for petrol pump operators, which had been a demand for over seven years. This decision, he explained, will benefit both operators and customers by offering better service and maintaining stable fuel prices.




Price Cuts Expected After Upcoming Elections

Minister Puri mentioned that the new rates are expected to take effect in states following the upcoming elections. In support of the decision, he highlighted a few examples: in the districts of Malkangiri in Odisha, petrol prices in villages such as Kunanpalli and Kalimela have already dropped by ?4.69 and ?4.55, respectively. Diesel prices in these areas have also been reduced by ?4.45 and ?4.32. Similarly, in Sukma, Chhattisgarh, petrol prices will reduce by ?2.09 and diesel by ?2.02.

Millions to Benefit from Increased Dealer Commissions

With the increase in dealer commissions, over 7 crore customers and employees of more than 83,000 petrol pumps across India stand to benefit. Around 1 million petrol pump workers are also expected to experience positive changes due to this policy. The government has also introduced an interstate freight service to facilitate the transport of oil to remote areas, ultimately supporting lower prices nationwide. This service will further help stabilize prices across states and make petrol and diesel more affordable.This fuel price reduction is expected to bring relief to consumers during the Diwali festivities, alleviating transportation costs and supporting rural communities that are farther from major distribution depots. The government's steps indicate a broader strategy to enhance access to affordable fuel while ensuring efficient services for all citizens.

# BJP changes strategy for Maharashtra polls: Not PM Modi, but THIS key leader to hold maximum rallies



Maharashtra Assembly Elections 2024: The election campaign in Maharashtra has gained momentum from Wednesday a day after the deadline the nomination ended for the assembly polls.Major rallies of key leaders are being organised by both Maha Vikas Aghadi and Mahayuti. Sources indicate that over 50 public meetings by prominent BJP leaders will take place during the Maharashtra Assembly elections. High-profile leaders, including Prime Minister Narendra Modi, Union Home Minister Amit Shah, and UP Chief Minister Yogi Adityanath, are expected to hold public meetings across the state.

PM Modi to hold rallies in THESE areas

According to sources, PM Modi plans to hold a total of eight public meetings in West Maharashtra, Vidarbha, Mumbai-Konkan, North Maharashtra and Marathwada. The responsibility for most public meetings has been given to Devendra Fadnavis, Nitin Gadkari and Chandrashekhar Bawankule.Sources associated with BJP said that Uttar Pradesh Chief Minister Yogi Adityanath will hold 15 rallies in different districts. Like Haryana, in Maharashtra too, CM Yogi will be seen seeking votes for BJP and NDA candidates. Apart from Yogi, Chief Ministers of BJP-ruled states will also come to Maharashtra for the election campaign.

Devendra Fadnavis to conduct maximum rallies

According to sources, Union Home Minister Amit Shah will hold 20 rallies, and Union Minister Nitin Gadkari will conduct 40 rallies. Meanwhile, Maharashtra Deputy CM Devendra Fadnavis will lead 50 rallies, and BJP State President Chandrashekhar Bawankule will conduct 40 rallies. Apart from these, rallies will also be conducted by local leaders.

It is worth noting that even in the Haryana elections, PM Modi and Amit Shah held fewer rallies, with most rallies conducted by local leaders. Following a similar strategy, the BJP has planned its approach in Maharashtra. In Haryana, the BJP won more seats than anticipated, forming a record government for the third consecutive time.

Who will hold how many rallies?
PM Modi: 8
Amit Shah: 20
Nitin Gadkari: 40
Devendra Fadnavis: 50
Chandrashekhar Bawankule: 40
Yogi Adityanath: 15

Maharashtra elections

The Assembly polls in Maharashtra will be held in a single phase on November 20. The votes for the state will be counted on November 23. The BJP is keen to retain power in Maharashtra along with allies Shiv Sena led by Chief Minister Eknath Shinde and the NCP led by Deputy Chief Minister Ajit Pawar.In the 2019 assembly elections, the BJP won 105 seats, the Shiv Sena 56, and the Congress 44. In 2014, the BJP secured 122 seats, the Shiv Sena 63, and the Congress 42.

# Kumbhakarana's sword of 5000 BC was found in a cave in Sri Lanka! Know what is being claimed on social media in India.

Kumbhkarana sword: In a video going viral on social media, a big claim is being made about finding the sword of Kumbhkarana, the younger brother of Ravana, the king of Lanka, described in Ramayana.A huge sword is also shown in it. After investigating these viral pictures, the truth and reality of this claim have now come to the fore.Kumbhkarana sword: In India, it is common to burn Ravana on Dussehra and perform Ramlila on Deepawali. Meanwhile, a video is going viral on social media, which claims that a huge sword of 5000 BC Kumbhakarna, younger brother of Lanka's king Ravana, has been found (kumbhakarna sword Sri lanka fact check). In this video, some people wearing protective gear are shown with a sword, and it is kept inside a tunnel. It is claimed that this is Kumbhakarna's sword. Kumbhakarna was the younger brother of Lanka's king Ravana, whose description is found in the Hindu epic Ramayana. In this video showing four slides, archaeologists are said to be standing near the sword (kumbhakarna sword).

This looks like the inside of a tunnel

While sharing it, many people have claimed that Kumbhakarna's sword has been found. Before we know the truth of the viral video, let us know what is in it. The video being shared on social media has four slides, in which a huge sword is lying on the ground. It appears to be the inside of a tunnel, near which two people are standing wearing protective gear. In another picture, three men are seen looking at the huge sword. Their faces are not clear. However, they appear to be very small in proportion to the sword.

What is the truth behind the pictures going viral?

When Newschecker investigated these pictures (kumbhakarna sword found fact check), it was found that the faces of the people near the sword were not clear. Along with this, there was extra shiny texture in all four pictures. All these signs point towards



AI imagery. That is, these pictures have been created using artificial intelligence (AI image).

Image created using AI

These photos were checked by the AI content detection tool True Media, which reported that three photos showed 'sufficient evidence of manipulation'. After assessing the photos, True Media found that it was 99% confident that the visuals were created using AI. TrueMedia said that this photo was created using Stable Diffusion, Midjourney, Dell E2, and other AI-generated photo-realistic visuals. On this basis, it is proved that the claim being made about the photo is false.

# Doctor Noor Alam rapes a woman after injecting her with a sedative, blackmails her with obscene video; victim attempts suicide

On Tuesday, 29th October, a private doctor identified as Noor Alam was arrested by the North 24 Parganas District Police in West Bengal as he repeatedly raped and threatened a female patient.According to reports, the female patient had approached him for treatment. He injected her with anaesthesia and raped her. During the assault, he also took obscene photographs of the victim and threatened to make them viral, using this to repeatedly rape her. The victim informed police that Alam also attempted to extort Rs 4 lakh from her.According to media reports, the incident occurred in Hasnabad. The woman, who lived alone, had been unwell for some time while her husband worked abroad. Some time ago, she went to Dr Noor Alam for treatment. After examining her, he suggested she receive an injection for



immediate relief. Although she was initially reluctant, Alam persuaded her by promising a quick recovery.Alam made the victim lie on a bed and injected her. Once injected, the victim lost consciousness. While she was unconscious, Alam raped her and made an obscene video of the act. When she regained consciousness, she found her clothes dishevelled and suspected she had been assaulted. Noor Alam showed her the video, beginning a cycle of blackmail. He threatened to make the video and photos viral if she spoke to anyone, using her fear to rape her multiple times.During this period, Alam also demanded Rs 4 lakh from the victim, threatening to make the obscene video viral if she failed to pay. Distressed by the rape, blackmail, and threats, the victim fell into depression and even attempted suicide but was unsuccessful. Neighbours informed her husband about her suicide attempt over the phone.Her husband immediately returned home and learned of her ordeal. He filed a written complaint with the police. Based on his complaint, a case was registered against Dr Noor Alam, who was arrested by the West Bengal police on 29th October 2024. Further investigation into the matter is underway.




రాయల్ స్పోర్ట్స్

# భారత్ చేతిలో ఓటమే.. నా వీడ్కోలు ఆలోచనకు కారణం: మాథ్యూ వేడ్




ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ వేడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికేశాడు. అయితే, బిగ్‌బాష్ లీగ్‌లో హెూబర్ట్ హరికేన్స్ తరఫున వేడ్ కనీసం మరో రెండు సీజన్లు ఆడే అవకాశాలున్నాయి.ఇప్పటివరకు తనకు మద్దతుగా నిలిచిన ప్రతిఒక్కరికీ వేడ్ ధన్యవాదాలు తెలిపాడు. త్వరలో పాకిస్థాన్‌తో టీ20 సిరీస్‌లో ఆడే ఆస్ట్రేలియా జట్టుకు సేవలందించే కోచింగ్ బృందంలో వేడ్ కూడా సభ్యుడు కావడం గమనార్హం. గత పొట్టి కప్ తర్వాత తన కెరీర్ చరమాంకానికి వచ్చినట్లు అర్థమైందని ఇప్పటికే వెల్లడించిన వేడ్.. భారత్ చేతిలో ఓటమి తర్వాత ఈ నిర్ణయానికొచ్చేసినట్లు తెలిపాడు."అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ఇచ్చేందుకు మంచి సమయం కోసం వేచి చూశా. అయితే, టీ20 ప్రపంచకప్‌లో భారత్ చేతిలో ఓటమి తర్వాత ఇక నేను వీడ్కోలు పలకాలనే ఆలోచన మొదలైంది. ఆ మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో కూర్చొని.. ఇక నా కెరీర్ ముగిసిందనే భావన కలిగింది. నేను అనుభవించిన భావోద్వేగ క్షణాలు అవే. కానీ, కుర్రాళ్లకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. జోష్ ఇంగ్లిస్ మార్గం సుగమమైంది. గత కొన్ని నెలలుగా అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ప్రస్తుతం నంబర్ 1 వికెట్ కీపర్. తప్పకుండా అతడు బాధ్యతలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాడనుకుంటా. టాప్ నుంచి మిడిలార్డర్ వరకు ఆడే బ్యాటర్ కోసం జట్టు చూస్తోంది. అందుకు ఇంగ్లిస్ చాలా బాగా నప్పుతాడు" అని వేడ్ వెల్లడించాడు.

**లీగుల్లో ఓకే..**

గత రెండేళ్లుగా గుజరాత్ టైటాన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. దేశవాళీ క్రికెట్‌లో ఆడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే బిగ్‌బాష్ బరిలోకి దిగుతానని తెలిపిన సంగతి తెలిసిందే. ఐఎల్‌టీ20, బీబీఎల్, అబుదాబి టీ10 లీగుల్లో ఆడనున్నాడు. 2021 టీ20 ప్రపంచకప్ గెలిచిన ఆసీస్ జట్టులో సభ్యుడైన 36 ఏళ్ల వేడ్.. 13 ఏళ్ల కెరీర్‌లో 36 టెస్టులు, 97 వన్డేలు, 92 టీ20లు ఆడాడు. 2021 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో వేడ్ (17 బంతుల్లో 41 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్‌తో కంగారూ జట్టును గెలిపించాడు.

# ఆర్సీబీకి మరోసారి కోహ్లీ కెప్టెన్ అవుతాడా..?



ఐపీఎల్ క్రీడాభిమానుల దృష్టి ఇప్పుడు ఆయా జట్లు ప్రకటించే రిటెన్షన్ జాబితాపైనే ఉంది. ఏయే ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటారు..ఎవరిని వేలంలోకి వదిలేస్తారనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు అందరి చూపు స్టార్ ఆటగాళ్లపైనే ఉంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలం జరగనుంది. ఇందుకోసం ఆయా జట్లు రిటెన్షన్ జాబితా ను ప్రకటించడానికి అక్టోబర్ 31 తుది గడువు. ఈనేపథ్యంలో స్టార్ ఆటగాళ్ల చుట్టూ పలు ఆసక్తికర కథనాలు కూడా చక్కర్లు కొడుతున్నాయి.ఇప్పటివరకూ ఒక్కసారి కూడా టైటిల్ గెలవనప్పటికీ.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఫ్యాన్ బేస్ ఎక్కువగానే ఉంటుంది. ఇక పరుగుల వీరుడు విరాట్ కోహ్లీ ఆ జట్టులో ప్రధాన ఆకర్షణ. అతడు కెప్టెన్సీ బాధ్యతలు వదులుకొని బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. గత మూడు సీజన్లుగా జట్టును ఫాఫ్ డుప్లెసిస్ నడిపిస్తున్నాడు. అయితే.. మెగా వేలానికి ముందు డుప్లెసిస్‌ను రిటెయిన్ చేసుకోవడానికి ఆ జట్టు ఆసక్తిగా లేనట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఆ జట్టుకు కొత్త కెప్టెన్ రావడం ఖాయం. ఇక గతంలో జట్టును ముందుండి నడిపించిన కోహ్లీ పేరే ఈ జాబితాలో ప్రధానంగా వినిపిస్తోండటం గమనార్హం.విరాట్ కోహ్లీ మరోసారి ఆ జట్టుకు కెప్టెన్‌గా మారే అవకాశాలు లేకపోలేదని పలు మీడియా కథనాలు కూడా వెల్లడిస్తున్నాయి. మరోవైపు అభిమానులు కూడా కోహ్లీని మరోసారి ఆర్సీబీ సారథ్య బాధ్యతల్లో చూడాలని ఆసక్తిగా ఉన్నారు. మరి విరాట్ అందుకు అంగీకరిస్తాడా లేదో తెలియాల్సి ఉంది.

**కేఎల్ రాహుల్, పంత్ కూడా..**

ఆర్సీబీ ఈసారి కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లను తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ కెప్టెన్ బాధ్యతలు స్వీకరించేందుకు కోహ్లీ సిద్ధంగా లేకపోతే.. కేఎల్ రాహుల్‌ను తీసుకొని ఆ బాధ్యతలు అప్పగించాలని ఆ జట్టు యాజమాన్యం భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే.. వీటిపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు యాజమాన్యం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం మాత్రం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్సీబీకి కొత్త సారథిగా ఎవరు వస్తారనే విషయంపై అభిమానుల్లో ఉత్కంఠ మాత్రం కొనసాగుతోంది.ఇప్పటివరకూ ఐపీఎల్ చరిత్రలో ఒకే జట్టుకు కొనసాగుతున్న ఆటగాడు విరాట్ కోహ్లీ. ఆ జట్టుకు 2013 నుంచి 2021 వరకూ సారథ్య బాధ్యతలు నిర్వర్తించాడు. జట్టును ఒకసారి ఫైనల్ వరకూ తీసుకొచ్చాడు. అయితే టైటిల్ మాత్రం అందించలేకపోయాడు. ఇక విరాట్ కెప్టెన్సీ నుంచి వైదొలగడంతో.. చెన్నై జట్టు నుంచి వచ్చిన డుప్లెసిస్‌కు జట్టు ఆ బాధ్యతలు అప్పగించింది.కాగా ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి ఫ్రాంచైజీలకు ఇప్పటికే ఐపీఎల్ పాలకవర్గం అనుమతించింది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కలిసి ఉంటుంది. ఈ జాబితాను ప్రకటించడానికి గడువు ఈనెల చివరి తేదీ వరకు మాత్రమే. ఇప్పటివరకు ఏ ఫ్రాంచైజీ కూడా అధికారికంగా జాబితాను విడుదల చేయలేదు.

# పవన్ కళ్యాణ్ మూవీ దీపావళి ప్రామిస్ బ్రేక్...!




పవన్ కళ్యాణ్ పూర్తిగా రాజకీయాలు, పరిపాలనపై దృష్టి పెట్టారు. అయితే ఆయన మొదలు పెట్టిన సినిమాలను పూర్తి చేసే బాధ్యతను సైతం నెత్తికి ఎత్తుకున్నారు. హరిహర వీరమల్లు, ఓజీ సినిమాలు షూటింగ్ ముగింపు దశలో ఉన్నాయి. కనుక తప్పనిసరి పరిస్థితుల్లో ఆ సినిమాలను పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ఏదో ఒక సమయంలో వాటికి డేట్లు కేటాయిస్తున్నారు. ఇటీవల హరి హర వీరమల్లు సినిమా కోసం డేట్లు ఇచ్చిన పవన్ కళ్యాణ్ దీపావళి పండుగ తర్వాత ఓజీ సినిమా కోసం డేట్లు ఇచ్చేందుకు ఓకే చెప్పారని సమాచారం అందుతోంది. మొత్తానికి ఉప ముఖ్యమంత్రిగా ఉండి కూడా సినిమాలు చేస్తూ ఉన్నారు. ఈ దీపావళికి హరి హర వీరమల్లు సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేస్తాం అంటూ కొన్ని రోజుల క్రితం చిత్ర యూనిట్ సభ్యులు ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అప్‌డేట్ లేదు. దీపావళికి మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. కనుక హరిహర వీరమల్లు సినిమా నుంచి ఎలాంటి అప్‌డేట్ ఉండదని కన్ఫర్మ్ అయింది. పెద్ద ఎత్తున అంచనాలు ఉన్న ఈ సినిమా నుంచి మొదటి పాట కోసం ఎంతో ఆసక్తిగా అభిమానులు ఎదురు చూశారు. కానీ చివరకు చిన్న అప్‌డేట్ కూడా లేకుండానే పాట విడుదల తేదీని మార్చేశారనే వార్తలు వస్తున్నాయి. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఉన్నా సినిమాలు చేయాలని కోరుకునే వారు చాలా మంది ఉంటారు. వారందరి కోసం ఈ సినిమా నుంచి దీపావళి కానుక వస్తుందని అంతా భావించారు. కానీ నిర్మాణ సంస్థ మాట మార్చేసింది. ఇప్పట్లో సినిమా విడుదల ఉండే పరిస్థితి లేదు, అలాగే పాటను సైతం విడుదల చేసే అవకాశం లేదు అంటూ యూనిట్ సభ్యులు అనధికారికంగా చెబుతున్నారు. పాట విషయంలో పవన్ కళ్యాణ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదని, అంతే కాకుండా రికార్డింగ్ సైతం పూర్తి అవ్వలేదు అంటూ సమాచారం అందుతోంది.క్రిష్ మొదలు పెట్టిన హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ ఆలస్యం అవ్వడంతో చేతులు మారింది. క్రిష్ చేతి నుంచి ఇప్పుడు జ్యోతి కృష్ణ చేతికి ఈ ప్రాజెక్ట్ వెళ్లింది. రెండు పార్ట్‌లుగా రాబోతున్న హరిహర వీరమల్లు సినిమాను భారీ విజువల్ వండర్‌గా రూపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రముఖ వీఎఫ్ఎక్స్ కంపెనీతో వర్క్ చేయిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. మరో వైపు సాహెూ సుజీత్ దర్శకత్వంలో ఓజీ సినిమాను పవన్ కళ్యాణ్ చేస్తున్నాడు. హరి హర వీమల్లు సినిమాలో పవన్ కి జోడీగా నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తూ ఉండగా, ఓజీ సినిమాలో పవన్ కి జోడీగా ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే.

# రోలెక్స్ సీక్రెట్స్ రివీల్ చేసిన సూర్య



సౌత్ ఇండియాలో టాలెంటెడ్ స్టార్ హీరోగా ఉన్న సూర్య ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడానికి కంగువ సినిమాతో దూసుకెళ్తున్నాడు. ముంబైలో ఎక్కువ సమయాన్ని గడుపుతూ ఈ సినిమాను ఉత్తరాదిలో విస్తృతంగా ప్రమోట్ చేస్తున్నాడు. బాలీవుడ్ లో కూడా మంచి విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు.ఇటీవల కంగువ ప్రమోషన్ లో పాల్గొన్న సూర్య, తన క్రేజ్‌కి బూస్ట్ ఇచ్చిన విక్రమ్ సినిమాలో రోలెక్స్ పాత్ర గురించి ఆసక్తికర విషయాలు చెప్పాడు. సూర్య మాట్లాడుతూ, రోలెక్స్ పాత్రలో నటించడానికి వెనకున్న ఆలోచనలను వివరించాడు. "అది నేను ఎప్పటికీ మర్చిపోలేని రోజు. ఆ రోజు నాకు స్క్రిప్ట్ ఇవ్వలేదు, కేవలం సెట్ కు రాగానే సీన్ వివరించారన్నారు.నేను చాలా టెన్షన్ గా ఉన్నాను. ఆ రోజు కేవలం హాఫ్ డే షూట్ ప్లాన్ చేసుకున్నాం. ఆ సీన్ కోసం డైరెక్టర్ లోకేష్, టీం మొత్తం సెట్ రెడీ చేసింది. ఆ తర్వాత లోకేష్ నన్ను పిలిచి సీన్ ఏం చేయాలో వివరించారు," అని సూర్య చెప్పుకొచ్చాడు. ఇప్పటివరకు తెరపై పొగ త్రాగడం ప్రోత్సహించకుండా ఉండాలనే తన నియమాన్ని రోలెక్స్ పాత్ర కోసం అతిక్రమించినట్లు సూర్య వెల్లడించాడు."నేను ఎప్పుడూ తెరపై పొగ త్రాగనని మాట ఇచ్చుకున్నాను. కానీ నేను రోల్ లో విలన్ గా ఉన్నప్పుడు, సూర్యగా ఉన్న ఆస్తిత్వాన్ని ఎందుకు తెచ్చుకోవాలి? అందుకే, ఈసారి ఆ పాత్రకు తగ్గట్టు స్మోక్ చేశాను," అని సూర్య వివరించాడు. ఈ పాత్రకు ఎలాంటి ప్రిపరేషన్ చేయలేదని, ఆ సీన్ తీయడాన్ని అంతే త్వరగా పూర్తి చేయాలని అనుకున్నానని, ఎందుకంటే కమల్ సర్ ముందు నటించలేను అని చెప్పాడు.కమల్ హాసన్ ప్రొడక్షన్ లో నటించడం తనకు ఒక డ్రీమ్ నెరవేరినట్లు అని, లోకేష్ కనగరాజ్ తో పని చేయడం తనకు ఒక గొప్ప అనుభవంగా మారిందని సూర్య అన్నారు. రోలెక్స్ పాత్రపై సోలో సినిమా చేసే ఆలోచన కూడా నేడు మరింత బలపడిందని వెల్లడించాడు. సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ కంగువ చిత్రం నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాకు శివ దర్శకత్వం వహించారు.


# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్.. ఈసారి అలా ఉండదట



ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోయే సినిమా గురించి క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది. నవంబర్ చివరిలో ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం. వార్ 2 షూటింగ్ పూర్తి అయిన తర్వాత జనవరి చివరి వారంలో ఎన్టీఆర్ ఈ ప్రాజెక్ట్‌లో చేరతారని అంచనా. ప్రాథమికంగా యంగ్ టైగర్ లేని సన్నివేశాలను మొదటగా చిత్రీకరించనున్నారు.ప్రశాంత్ నీల్ ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో కేవలం నాలుగు సినిమాలు మాత్రమే తీశారు. కేజీఎఫ్ ను రెండు భాగాలుగా తెరకెక్కించి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ప్రశాంత్ నీల్ సినిమాలన్నీ బ్లాక్ థీమ్, డార్క్ విజువల్స్‌తోనే సాగుతుండటం వల్ల ప్రేక్షకులకు కొంత రొటీన్ మొనాటనస్ ఫీలింగ్ కలుగుతోందని భావిస్తున్నారు. ముఖ్యంగా సలార్ సినిమా ట్రైలర్ చూసినప్పుడు బ్లాక్ థీమ్ ఓవర్‌డోస్ అనిపిస్తోందని ఫీడ్‌బ్యాక్ వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్‌తో తీసే కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రశాంత్ కొన్ని మార్పులు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సినిమాకి కథా నేపథ్యం, విజువల్స్ లో కొత్తదనం చూపించేలా ప్లాన్ చేస్తున్నట్లు యూనిట్ వర్గాల సమాచారం. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లోని బ్లాక్ థీమ్, సినిమాలో ఉండదని, ఇది ఒక కొత్త స్టైల్‌లో ఉండబోతుందని తెలుస్తోంది. ప్రశాంత్ తనను తాను కొత్తగా ఆవిష్కరించుకోవడానికి ఈ సినిమాతో ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడు.నవంబర్ చివర్లో ఈ చిత్రం షూటింగ్ మొదలవుతుందని తెలిసింది. ప్రస్తుతం ఎన్టీఆర్ వార్ 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. దీంతో, ఎన్టీఆర్ ఈ చిత్రానికి జనవరి నుండి అందుబాటులోకి వస్తారని భావిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కి మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ బాధ్యతలు చేపడుతున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాను 2026 సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు.ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఎన్టీఆర్ అభిమానులు కూడా ఈ సినిమాతో అతని పాత్రలో కొత్తదనం ఆశిస్తున్నారు. ఒకవేళ ప్రశాంత్ తన గత సినిమాల థీమ్ నుంచి వేరే తరహాలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తే, ఇది అభిమానులకు కొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకం ఉంది. ఇక బంగ్లాదేశ్ బ్యాక్ డ్రాప్ లో సినిమా ఉంటుందని కూడా ఒక టాక్ వచ్చింది. అక్కడ ఉండే తెలుగు వారికి సపోర్ట్ గా హీరో ఎలా నిలిచాడు అనే స్టోరీ లైన్ తో సినిమా కథాంశం ఉంటుందని సమాచారం.

రాయల్ సినిమా

# రూ.1000 కోట్లు.. మన హీరో కంటే ముందే కొడతారా?



బాక్సాఫీస్ వద్ద రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు.. ఇప్పటి వరకు ఆ రికార్డు సాధించిన ఇండియన్ మూవీస్ ఏడే ఏడు. అమీర్ ఖాన్ దంగల్ మూవీ రూ.2 వేల కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టి టాప్ గ్రాసర్ ఇండియన్ సినిమాగా నిలిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత స్థానాల్లో బాహుబలి-2, ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్-2, పఠాన్, జవాన్ చిత్రాలు ఉన్నాయి. రీసెంట్ గా ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో వచ్చిన కల్కి 2898 ఏడీ మూవీ కూడా రూ.1000 కోట్ల క్లబ్ లో చేరింది.అయితే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2 సినిమా కూడా త్వరలో రూ.1000 కోట్ల క్లబ్ లోకి చేరుతుందని కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. రికార్డు స్థాయిలో ఓపెనింగ్స్ సాధిస్తుందని, అనేక రికార్డులు బద్దలవుతాయని అంచనా వేస్తున్నారు. ఎన్నడూ జరిగిన రీతిలో ప్రీ రిలీజ్ బిజినెస్ జరుగుతుందని, భారీ స్థాయిలో విడుదల అవుతుందని టాక్ వినిపిస్తోంది. దీంతో పుష్ప సీక్వెల్ రూ.1000 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం పక్కా అని అంతా చెబుతున్నారు.ఇప్పుడు సోషల్ మీడియాలో మరో వార్త చక్కర్లు కొడుతోంది. 2024లో పుష్ప-2 కన్నా ముందు రూ.వెయ్యి కోట్ల మార్క్ ను మరో రెండు చిత్రాలు అందుకునే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ హిట్ మూవీస్ కు సీక్వెల్స్ గా వస్తున్న సింగమ్ ఎగైన్, భూల్ భూలయ్యా-3 రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు ట్రేడ్ పండితులు. బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తాయని చెబుతున్నారు.ప్రస్తుతం ఈ రెండు సినిమాలపై ఆడియన్స్ లో ఓ రేంజ్ అంచనాలు ఉన్నాయి. మేకర్స్ భారీ హైప్ క్రియేట్ చేస్తున్నారు. ట్రైలర్ అండ్ ప్రమోషనల్ కంటెంట్ తో అంచనాలు పెంచుతున్నారు. కచ్చితంగా మూవీ చూడాలనిపించేంతగా ఇంపాక్ట్ చూపిస్తున్నారు. అందరి దృష్టి తమ వైపు తిప్పుకుంటున్నారు. దీంతో సినీ ప్రియులు అంతా ఆ చిత్రాల కోసం వెయిట్ చేస్తున్నారు. మౌత్ టాక్ బాగుంటే ఆ సినిమాలు రెండు రూ.1000 కోట్లు సాధించడం చాలా ఈజీ అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.అయితే రూ.1000 కోట్ల క్లబ్ లో బాలీవుడ్ ఇండస్ట్రీకి చెందిన దంగల్ కొన్నాళ్ల క్రితం చేరింది. ఆ తర్వాత షారుక్ రెండు చిత్రాలు జవాన్, పఠాన్.. రూ.వెయ్యి కోట్లకు పైగా వసూలు చేసి అబ్బురపరిచాయి. అనంతరం వివిధ హిందీ సినిమాలు రిలీజ్ అయినా.. అనుకున్నంత స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేదు. ఇప్పుడు సింగమ్ ఎగైన్, భూల్ భూలయ్యా-3 ప్రాజెక్టులు మాత్రం రూ.1000 కోట్ల ఫీట్ ను అందుకుంటాయని అంటున్నారు. మరి ఏం జరుగుతుందో తెలియాలంటే వేచి చూడాలి.

# ఆ పాత్రకి బాలయ్య సెట్టవుతారు - వెంకీ అట్లూరి

'లక్కీ భాస్కర్' సినిమాతో అక్టోబర్ 31న డైరెక్టర్ వెంకీ అట్లూరి థియేటర్స్ లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు. చివరిగా ధనుష్ తో 'సార్' మూవీ చేసి సూపర్ హిట్ అందుకున్న వెంకీ అట్లూరి ఇప్పుడు దుల్కర్ సల్మాన్ తో చేసిన 'లక్కీ భాస్కర్' ద్వారా మరో బ్లాక్ బస్టర్ ని తన ఖాతాలో వేసుకోవాలని అనుకుంటున్నారు. పీరియాడికల్ డ్రామాగా, ఇంటరెస్టింగ్ స్టోరీతో ఈ చిత్రాన్ని వెంకీ అట్లూరి తెరకెక్కించారు. ఈ మూవీ ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.ఇదిలా ఉంటే ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో వెంకీ అట్లూరి పాల్గొన్నారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఆయన చేస్తారో లేదో తెలియదు కానీ సుభాష్ చంద్ర బోస్ రోల్ కి బాలకృష్ణ బాగా సెట్ అవుతారు. అయన అప్పీరియన్స్, ఫిషియల్ ఫీచర్స్ సుభాష్ చంద్ర బోస్ పాత్రకి పర్ఫెక్ట్ గా సరిపోతాయని వెంకీ అట్లూరి పేర్కొన్నారు. ఈ మాటల బట్టి భవిష్యత్తులో వెంకీ అట్లూరి బాలయ్యతో సుభాష్ చంద్ర బోస్ కథతో మూవీ ఏమైనా చేస్తాడా అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి.బాలయ్య గతంలో విభిన్నమైన పాత్రలు చేశారు. కమర్షియల్ హీరోగా మాత్రమే దేశ భక్తి నిండిన పాత్రలలో నటించి మెప్పించారు. ఆ సినిమాలు కమర్షియల్ గా సక్సెస్ కాకపోయిన బాలయ్య పెర్ఫార్మెన్స్ కి విమర్శకుల ప్రశంసలు లభించాయి. క్రిష్ దర్శకత్వంలో 'గౌతమీపుత్ర శాతకర్ణి'గా నటించి మెప్పించారు. అందుకే బాలయ్యకి ఏ పాత్ర అయిన సెట్ అవుతుందని ఆయన అభిమానులు అంటున్నారు.బాలయ్య అన్ స్టాపబుల్ షోలో 'లక్కీ భాస్కర్' టీమ్ మొత్తం పాల్గొన్నారు. ఇందులో బాలకృష్ణ దుల్కర్ సల్మాన్ తో పాటు వెంకీ అట్లూరిపైన అదిరిపోయే పంచ్ లు వేశారు. అలాగే వెంకీ అట్లూరి చాలా ఇంటరెస్టింగ్ విషయాలు ఈ షోలో బాలయ్యతో చెప్పుకున్నట్లు తెలుస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com